నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
సోమవారం 27 జనవరి 2025
పేజీలు : 22



# అర్హులకే సంక్షేమ ఫలాలు

- సామాన్యులకు అందేలా అధికారులు పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ గౌతం
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గౌతం
- పోలీసుల గౌరవ వందనం
- సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్న వేడుకలు
- ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి, 26):మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ గౌతం పొట్రూ ఉదయం 9 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా అభివృద్ధిపై దృష్టి..... జిల్లాను అన్ని రంగాల్లో మిగతా 3లో

# అర్హులైన పేదలందరికీ... సంక్షేమం అందుతుంది



- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- కలెక్టరేట్‌లో ఘనంగా గనతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- వివిధ శాఖల శకటాలతో పండుగ వాతావరణం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 26) : అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతాయని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ఆయన ప్రసంగించారు. ఎందరో త్యాగధనుల ప్రాణ త్యాగాల ఫలితమే నారాయణ రెడ్డి మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం కలిగిన రోజు నిజమైన పండుగని అన్నారు. ఇలాంటి పండుగ వాతావరణం గణతంత్ర దినోత్సవం రోజు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కింద నిరుపేదలకు లబ్ధి కలిగించడం సంతోషమని తెలిపారు. ఈ గ్రామంలో రైతు భరోసా కింద 469 మంది రైతులను గుర్తించి వారికి మిగతా 2లో



## అందరి సహకారంతోనే
# జిల్లా అభివృద్ధి సాధ్యం

- రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంది
- భారత రాజ్యాంగం రూపొందించిన రాజ్యాంగ నిపుణులకు జోహార్లు
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- కలెక్టరేట్‌లో ఘనంగా 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 26) ః జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుటకు అందరి సహకారంతో ముందుకు వెళ్దామని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. 76 వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కలెక్టరేట్ ఆవరణలో జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశమును నిలుపుకొనేందుకు భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ మిగతా 3లో

# జోరుగా మాంసం విక్రయాలు

- చోద్యం చూస్తున్న పురపాలక సంఘం అధికారులు
- తనిఖీల ఊసెత్తని అధికారులు
- రోడ్లపైనే మద్యం సేవించిన మందుబాబులు



మేడ్చల్, మేజర్‌న్యూస్ (జనవరి 26) : భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుగా సంబరాలు చేసుకుంటున్న క్రమంలో ఖచ్చితంగా పాటించాల్సిన వ్యాపారులు నిబంధనలను ఉల్లంఘించి మేడ్చల్ పురపాలక సంఘంతో పాటు మండలంలో జోరుగా మాం సం విక్రయాలు, రోడ్డుపైనే మందుబాబులు మద్యం సేవించడం చర్చనీయాంశమైంది. గణతంత్ర దినోత్సవం రోజున, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రోజు భారత రాజ్యాంగం ప్రకారం మద్యం, మాంసం అమ్మకాలు పూర్తిగా నిషేధం. కాని ఇవేమీ పట్టనట్టు మటన్, చికెన్ విక్రయించే వ్యాపారు లు జోరుగా మాంసం విక్రయాలు చేస్తున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున మాంసం విక్రయాలు జరిపినా మద్యం అమ్మకాలు సాగించినా బార్లు, మద్యం దుకాణాలు తెరిచినా సదరు నిర్వాహకులపై చట్టపర మైన చర్యలు కఠినంగా ఉంటాయి. అయితే అటువంటి నిబంధనలు ఏమీ మేడ్చల్ పురపాలక సంఘంతో పాటు మండలంలో లేవు. మేడ్చ ల్ పురపాలక సంఘం పరిధిలో నగరంలోని పలు ప్రాంతాలలో కొం దరు మటన్, చికెన్ వ్యాపారులు యథేచ్ఛగా షాపులు ఎప్పటి లాగే తెరిచి వ్యాపారం చేస్తున్నా పురపాలక సంఘం అధికారులు పట్టిం చుకోకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. కొన్ని చోట్ల చికెన్ వ్యాపా రులు షాపుని సగానికి మూసి ఉంచి వినియోగదారుడు వచ్చే క్రమంలో చికెన్ ఇచ్చి మళ్ళీ యధా విధిగా షాప్పు మూసి ఉంచి విక్రయాలు చేశారు.

## ఇచ్చిన హామీ ప్రకారం...
# ఆరు గ్యారెంటీలు అమలు

- సంక్షేమ పథకాలన్నీ అర్హులకు అందుతాయి
- ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
- సుల్తాన్ పల్లిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ సి.నారాయణరెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 26) : ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని, ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు అమలు చేసిచూపించిందని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి తెలంగాణ ప్రభుత్వం నూతనంగా అమలు పరుస్తున్న పథకాలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను గ్యారెంటీగా అమలు చేస్తున్నామని, ఏళ్ల తరబడి పేదలు నోచుకోని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసాతో పాటు రైతులకు ఎకరాకు ఆరువేల రూపాయల చొప్పున రెండు దఫాలుగా రైతు భరోసా నేటి నుంచి అందిస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి అనుమానం లేకుండా అర్హత గల ప్రతి ఒక్కరికి ఈ పథకాలన్నీ అందిస్తామని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో రేషన్ కార్డుల కోసం 80,000 మంది, ఇందిరమ్మ ఇండ్ల కోసం 36 వేల మంది, రైతు ఆత్మీయ భరోసా కోసం సుమారు 5000 మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని, రైతు భరోసా కోసం సాగు భూమిని గుర్తించామని అన్నారు.

శంషాబాద్ మండలంలో రేషన్ కార్డుల కోసం 6 వేల 284 మంది, ఇందిరమ్మ ఇళ్ల కోసం 3 వేల 758 మంది, ఆత్మీయ రైతు భరోసా కోసం 262 మంది దరఖాస్తు చేసుకోగా, రైతు భరోసా కోసం 16 వేల ఎకరాల సాగు భూమిని గుర్తించి ఆ రైతుల ఖాతా లో ఈ పంట కాలానికి ఎకరాకు రూ.6000 బ్యాంకుల ఖాతాలో వేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మిగతా 2లో

### ఎమ్మెల్యే గైర్హాజరు... నిరాశకు గురైన స్థానిక కార్యకర్తలు

రాజేంద్రనగర్ మండల పరిధిలోని సుల్తాన్‌పల్లిలో ప్రతిష్ఠాత్మకంగా నిర్విహించాల్సిన నాలుగు గ్యారెంటీల అమలు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే గైర్హాజరు కావడం... ఆ మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలను కొంత నిరుత్సాహానికి గురిచేసింది. వాస్తవంగా ఈ కార్యక్రమా నికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి హాజరు కావాల్సి ఉండగా... ఆమె పర్యటన రద్దు అయింది. ఈ క్రమంలో కలెక్టర్ నారాయణరెడ్డి... ప్రభుత్వం చీఫ్ వీప్ పట్నం మహేందర్‌రెడ్డితో కలిసి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అయితే ఈ కీలకమైన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే హాజరు కాకపోవడంతో ఎమ్మెల్యే వర్గానికి చెందిన స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కొంత నిరుత్సాహంగా కనిపించారు. ఆలోటును మహేందర్‌రెడ్డి భర్తిచేసే ప్రయత్నం చేసి కార్యక్రమాన్ని ముందుకు నడిపారు. కాగా ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత లేదని గ్రామానికి చెందిన మహిళల నుంచి కొంత వ్యతిరేకత రావడంతో కలెక్టర్ వారిని సముదాయించే ప్రయత్నం చేశారు.

## ఇచ్చిన హామీ ప్రకారం...

# ఆరు గ్యారెంటీలు అమలు



**మొదటిపేజీ తరువాయి...** సంవత్సరానికి 12000 రూపాయలు అందించడం జరుగుతుంది అని, మొదటి విడతగా 6000 రూపాయాలను వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 5 మందిని ఎంపిక చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్ల కోసం 70 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగింది అని అన్నారు. రేషన్ కార్డుల కోసం 376 దరఖాస్తులు వచ్చాయని, వాటిని పరిశీలించగా 340 దరఖాస్తులను ఎంపిక చేయడం జరిగిందని అందులో 305 మందికి రేషన్ కార్డు లు అందజేస్తామని తెలిపారు. ప్రతి పథకంలో పది మంది లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఇది నిరంతర ప్రక్రియని కొనసాగుతాయని, రాని వారు ఎవరు కంగారు పడాల్సిన అవసరం లేదని తెలిపారు.అన్ని పథకాలు ఎలాంటి వ్యత్యాసం లేకుండా, పక్షపాతం లేకుండా స్యాచురేషన్ పద్ధతిలో అం దించడం జరుగుతుందని తెలిపారు. ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి విడుత ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, అనంతరం మిగిలిన వారికి కూడా మంజూరు చేస్తామని వెల్లడించారు. అంతకు ముందు గౌరవ రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ. రేవంత్ రెడ్డి గారి ప్రసంగాన్ని ఎల్ఈడీ స్క్రీన్ ద్వారా వినిపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్, మాజీ జెడ్పిటిసి సతీష్, రాజేంద్రనగర్ ఆర్డీవో, స్థానిక తహశీల్దార్, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జెల్‌పల్లి నరేందర్, సుల్తాన్‌పల్లి మాజీ సర్పంచ్ మాజీ సర్పంచ్ దండు ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ... సంక్షేమం అందుతుంది



**మొదటిపేజీ తరువాయి...** ఈ స్వాతంత్ర్యం అని, స్వాతంత్ర్యం తరువాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన దార్శనికులు, మేధావుల ఆలోచనలకు అనుగుణంగా రచించబడ్డ భారత రాజ్యాం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని కలెక్టర్ గుర్తు చేశారు. తత్ఫలితంగా భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, ఈరోజును యావత్ భారతదేశం ఆనందోత్సాహాలతో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర దినోత్సవ పర్వదినాన్ని జరుపుకుంటున్నదని అన్నారు. రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్తు కొరకు అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశ రాష్ట్రాల్లో ప్రథమ స్థానంలో తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయుచున్నదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిని జిల్లా కలెక్టర్‌గా తెలియజేయుటకు సంతోషిస్తున్నానన్నారు. అందుకు గాను తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టి...ఈ సర్వే ద్వారా 5 లక్షల 62 వేల 598 కుటుంబాల సమగ్ర సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ఈ రోజు నుండి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఈ నాలుగు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్ర్య సమర యోధులు ఎమ్. రాంరెడ్డిని కలెక్టర్ ఘనంగా సత్కరించారు. అనంతరం అభివృద్ధి కార్యక్రమాలను ఆవిష్కరిస్తూ... ఏర్పాటు చేసిన గ్రామీణాభివృద్ధి, విద్యాశాఖ, రవాణా, వైద్య ఆరోగ్య తదితర శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి.

గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మహేశ్వరం సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, ఇబ్రహీంపట్నం గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, కేజీవీబీ, మహాత్మాగాంధీ జ్యోతిబా పులే స్కూల్, నాదర్ గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్, తుక్కుగూడ జిల్లా పరిషత్ హైస్కూల్, తెలంగాణ మైనార్టీ హై స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని విద్యార్థులు తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డి.సి.పి సునీత రెడ్డి, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.
























# అందరి సహకారంతోనే జిల్లా అభివృద్ధి సాధ్యం



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



ప్రసంగిస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

**మొదటిపేజీ తరువాయి...** సారధ్యంలో భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి తెచ్చుకున్నామన్నారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు చేసిన అమరవీరులకు, భారత రాజ్యాంగం రూపొందించిన రాజ్యాంగ నిపుణులకు జిల్లా కలెక్టర్ జోహార్లు అర్పించారు. ప్రజాపాలన, పారదర్శకతతో సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయము, సమాన అవకాశాలు అందించాలనే మన ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు ఉందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తము హామీలను ఒక్కొకటిగా అధికారములోకి వచ్చిన 48 గంటల నుండి అమలు చేయడము ప్రారంభించినదని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ప్రక్రియలో భాగంగా ప్రభుత్వము ఈ 26 జనవరి నుండి 4 పథకాలను అమలు చేయబోవుచున్నామని అన్నారు. ఈ పథకాల వివరాలు గ్రామములో ప్రజలందరికి తెలియజేసి వారి అభిప్రాయము సేకరించడానికి జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు మరియు మున్సిపల్ వార్డ్ లలో గ్రామ/వార్డ్ సభలు తేది 21-01-2025 నుండి 24-01-2025 వరకు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామములలో నివసిస్తున్న అర్హులైన అందరి లబ్దిదారులకు ఈ పథకాల కింద సహాయం అందించాలని ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యమని తెలిపారు. ఇంకను మిగిలిపోయిన లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్దిదారులను గుర్తించి వారికి సహాయం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వడానికి "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకం అమలు చేయబడుతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి మరియు రైతు సంక్షేమమే మన ప్రభుత్వం మొదటి ప్రాదాన్యత అంశమని అందులో భాగంగా "రైతు భరోసా" సహాయాన్ని ప్రతి సంవత్సరం ఎకరాకు 12 వేల రూపాయలకు పెంచడం జరిగింది. వ్యవసాయయోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయాన్ని ఈ నెల 26వ తేది నుండి అందించడానికి నిర్ణయించబడినదని, వ్యవసాయయోగ్యము కాని భూములకు ఈ సహాయం వర్తించదని ఆయన తెలిపారు. అన్ని గ్రామాలలో ఉన్న రైతులందరూ ఈ పంట పెట్టుబడి సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. రేషన్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి , అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణికి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రేషన్ కార్డులలో అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలలో గత గ్రామసభల ద్వారా ఇండ్లు లేని వారి నుంచి ధరఖాస్తులు స్వీకరించామని అట్టి ధరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగింది మరియు ఇప్పుడు గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. వివరాలు స్వీకరించిన తరువాత అర్హులైన అందరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గృహ జ్యోతి పథకం ద్వారా రెండు వందల యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ ని వినియోగించుకొనే గృహాలకు ఉచిత విద్యుత్ ను అందించడం ప్రధాన లక్ష్యమని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు విద్యుత్ శాఖ వారు '0' బిల్లులు జారీ చేస్తారుని తెలిపారు. 1 మార్చి 2024 నుండి గృహ జ్యోతి సున్నా బిల్లుల జారీ ప్రారంభం అయ్యిందని ఆయన తెలిపారు. జిల్లాలో ఈ పథకం కింద జూన్ నుండి ఇప్పటివరకు 1 లక్ష 36 వేల వినియోగదారులకు రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగినదన్నారు. ఈ పథకం క్రింద అందించిన విద్యుత్తుకుగాను 30 కోట్ల 06 లక్షల రూపాయలను ప్రభుత్వం డిస్కంలకు చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కొత్తగడి బాలికల గురుకుల పాఠశాల, కస్తూరిబా, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మోమినిపేట్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గిరిజన ఆశ్రమ పాఠశాల బండివెనుక చర్ల, మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సంగం లక్ష్మీబాయి పాఠశాల విద్యార్థినిలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. కార్యక్రమంలో భాగంగా 2403 జిల్లా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింక్ ద్వారా 219 కోట్ల 82 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను అదేవిధంగా మెప్మా ద్వారా 346 స్వయం సంఘాలకు 43 కోట్ల 50 లక్షల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కులను కలెక్టర్ అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులకు , ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, మున్సిపల్ కమిషనర్ మంజుల రమేష్, జిల్లా అధికారులు, వివిధ పాఠశాల విద్యార్థినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.



కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న డిపిఓ జయసుధ



కలెక్టరేట్‌పై జెండాను ఆవిష్కరిస్తున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**అనంతసాగర్‌లో అర్హులైన లబ్ధిదారులకు ప్రజాపాలన పథకాల పంపిణీ**



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 26): అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కుల్కచర్ల మండలం పరిధిలోని అనంతసాగర్ లో ప్రజాపాలన పథకాలు రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా పథకాల లబ్దిదారులను గుర్తించి ప్రొసీడింగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా అమలు చేస్తామని చెప్పారు. ఎవరు కూడా అపోహలు నమ్మవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చి తీర్చడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసూచంద్ర, డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మెన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, బ్లాక్ 2 అధ్యక్షుడు భరత్ కుమార్, మండల ప్రత్యేక అధికారి వెంకన్న, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, తహసిల్దార్ మురళీధర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాము నాయక్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# మేడిపల్లి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..



మేడిపల్లి ,మేజర్ న్యూస్( జనవరి 26):భారత 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం మేడిపల్లి ప్రెస్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి చిర్ర శ్రీధర్ రెడ్డి జాతీయ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లయ్య మాట్లాడుతూ...... భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యంగామని రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని రాజ్యంగా ఫలాలు బలహీన వర్గాల కు అందేలా మీడియా పాత్ర పోషించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎన్.రాము యాదవ్, ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, సలహాదారులు, కో అర్డీనేటర్,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

**-క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్గిస్తాయి.....**
**-బహుమతుల ప్రదానోత్సవంలో మేడిపల్లి సీఐ గోవింద్ రెడ్డి**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మేడిపల్లి సీఐ అర్.గోవింద్ రెడ్డి అన్నారు. ఆదివారం మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆవరణలో జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు నిర్వహించి న ఆటల పోటిలలో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నిత్యం వార్తా సేకరణలో ఉండే జర్నలిస్టులకు ఇలాంటి ఆటల పోటీలు మానసిక ఒత్తిడి నుండి విముక్తి కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష,కార్యదర్శులు కల్యూరి ఎల్లయ్య, చిర్ర శ్రీధర్ రెడ్డి,కోశాధికారి ఎన్.రాములు యాదవ్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యులకు సంక్షేమ ఫలాలు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ గౌతం.

**మొదటిపేజీ తరువాయి...** అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ గౌతం పొట్రూ పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పేదలకు అందించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయలని సూచించారు. గత సంవత్సరం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలను తెలియజేశారు.

★ సాంస్కృతిక కార్యక్రమాలు...

జిల్లా విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సంగీతం, నాటకాల ద్వారా వారు అందరినీ అలరించారు.

★ ఉత్తమ సేవలకు ప్రశంసలు....

ఉద్యోగ నిర్వహణలో ప్రతిభ చూపిన అధికారులను కలెక్టర్ గౌతం ప్రశంసాపత్రాలతో గౌరవించారు. ఈ వేడుకలలో డీసీపీ కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి, రెవెన్యూ అధికారిణి హరిప్రియ, కలెక్టరేట్ ఏవో రాం మోహనరావు, ఇతర జిల్లా ఉన్నతాధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. జిల్లా పౌరులు ఈ వేడుకల ద్వారా గణతంత్ర దినోత్సవ మహత్యాన్ని ఆనందంగా పంచుకున్నారు.



# ప్రతి ఒక్క అర్హునికి సంక్షేమ పథకాలు అందిస్తాం

▶▶ నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ▶▶ లబ్దిదారులకు సంక్షేమ పథకాల సర్టిఫికెట్లు అందజేత





మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 26) : రాష్ట్రంలోని ప్రతి ఒక్క అర్హునికి సంక్షేమ పథకాలు అందిస్తాం అని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రారంభోత్సవంలో భాగంగా ఆదివారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హజరై లబ్దిదారులకు నేరుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అంచెలంచెలుగా ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తూ పేద ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే మూడు సంక్షేమ పథకాలను అమలు చేసి ఇప్పుడు మిగతా సంక్షేమ పథకాలను గ్రామసభల ద్వారా ఎంపిక చేసి ప్రతి ఒక్క అర్హునికి అందించడం జరుగుతుందన్నారు. జాబితాలో ఎవరిదైన పేరు రాకుంటే నేరుగా అధికారులకు దరఖాస్తు చేసుకుంటే అధికారులు పర్యవేక్షించి అమలు చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, పారదర్శకంగా ఎవ్వరి మధ్యవర్తిత్వం లేకుండా అర్హులైన ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందిస్తామని స్పష్టం చేశారు. నిజమైన అర్హులకే సంక్షేమ పథకాలు అందే విధంగా గ్రామంలోని మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, ఎంపిడివో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, మండల ప్రత్యేకాధికారి సుజాత, పిఏసిఎస్ చైర్మెన్ వెదిరె హన్మంత్ రెడ్డి, ఎంపివో ఉమారాణి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ కంభాలపల్లి గురునాధ్ రెడ్డి, వైస్ చైర్మెన్ మంకాల కరుణాకర్, మండల వ్యవసాయ అధికారి కృష్ణ మోహన్, ఏపీవో వీరాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సునీల్ కుమార్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా....

-మహనీయుల ఆశయాలను నెరవేర్చాలి :ఎమ్మెల్యే కాలే యాదయ్య..



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) : చేవెళ్ల మండలంలో 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద మువ్వనెన్నల జెండా రెపరెపలాడింది. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో చంద్రకళ, చేవెళ్ల మున్సిఫ్ కోర్డు ఆవరణలో న్యాయమూర్తి దశరథ రామయ్య, ఏసీపీ కార్యాలయం వద్ద ఏసీపీ కిషన్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో హిమాబిందు, చేవెళ్ల పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏడీఏ, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్య, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, వివేకానంద కళాశాల వద్ద ప్రిన్సిపల్ జైపాల్‌రెడ్డి, శ్రీచైతన్య కళాశాల వద్ద ప్రిన్సిపల్ శేఖర్, మోడల్ స్కూల్ వద్ద ప్రిన్సిపల్ చిన్నపురెడ్డి, సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద మండల కార్యదర్శి సత్తిరెడ్డి, వివిధ పార్టీ కార్యాలయాల ఇంచార్జీలు జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతం అలపించారు. అనంతరం మహనీయులను స్మరించుకున్నారు. ఈకార్యాలయంలో అధికారులు, నాయకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 26):మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలు, తాండాలలో ఆదివారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు, అధికారులు, ఉద్యోగులు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని విజయడైరీ వద్ద మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, ముదెంటి దేవయ్యగౌడ్, మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మార్కెట్‌కమిటి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, లంబాడహక్కుల పోరాటసమితి జాతీయ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ నేత నేనావత్ బాలునాయక్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శరత్‌రెడ్డి, మసున విష్ణునేత, కెజిబివి విద్యార్థినీలు తదితరులతో కలిసి విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేయగా పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్.ఐ నాగరాజుగౌడ్, పి.ఎస్.ఐ ఉపేందర్‌రెడ్డి , పోలీసు ఉద్యోగులు, సిబ్బందితో కలిసి సి.ఐ జగదీష్ జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఎదుట ఆయా శాఖల అధికారులు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేయగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలు, గ్రామపంచాయతి కార్యాలయాల ఎదుట భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ నేతలను స్మరిస్తూ స్థానిక వీధుల గుండా ర్యాలీలు నిర్వహించారు. విజయడైరి ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో మాడ్గుల ఫీల్డ్ అసిస్టెంట్ ముద్దం కృష్ణగౌడ్, స్థానిక నాయకులు పులికంటి శేఖర్, అన్నెపాక విజయ్, చందునాయక్, చిక్కుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# రావిర్యాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 26): తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలోఘనంగా గణతంత్ర దినోత్సవ వే డుకలు నిర్వహించారు.ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా వార్డు కార్యాలయంలో జాతీయ జెండాను మాజీ ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బోద యాదగిరిరెడ్డి, ఎరుకల శివకుమార్‌గౌడ్ అడ్వకేట్ అశోక్, నాయకులు అంజనేయులు, రాజు వార్డు అధికారులు గ్రామ పెద్దలు మున్సిసల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో కాని అభివృద్ధి యేడాదిలోనే కాంగ్రెస్ చేసిచూపుతున్నది

▶▶ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ప్రతి హామిని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చితీరుతుంది

▶▶ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజలంతా సద్వినీయోగం చేసుకోవాలి ▶▶ టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 26): పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కాని అభివృద్ధి యేడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిచూపుతున్నట్లు తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్‌కమిటి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన ప్రతి హామిని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చితీరుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా పథకాల ప్రారంభోత్సవానికి ఆదివారం నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి టిపిసిసి చీఫ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, ఆయన చేసిన అప్పులను చెల్లిస్తూ తెలంగాణను అన్ని రంగాలలో ప్రగతి పథంలో తీసుకెళ్తున్నారనన్నారు. కెసిఆర్ చేసిన ఏడున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుకు తమ ప్రభుత్వం ప్రతినెల వడ్డీ కడుతున్నామన్నారు. తమ అధినేత సీఎం రేవంత్ రెడ్డి ప్రతి నిమిషం జనం కోసం పనిచేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు అందజేస్తామని భరోసా ఇచ్చారు. షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దోచుకోవడం దాచుకోవడమే తప్ప ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల పార్టీ అని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుస్తుందని దీమా వ్యక్తం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు టి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఏఐసీసీ అబ్జర్వర్ కుసుమ కుమార్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ అబ్దుల్ ఫైయోమ్, డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు ఫయూమ్ కురేసి, మాజీ ఎమ్మెల్యేలు భీక్ష్వ కిష్టయ్య,చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎం శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, తాహసిల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో సుమతి, నాయకులు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేపల్లె కుమార్ గౌడ్, పసుల బుచ్చయ్య, మంకాల శ్రీశైలం, ఎం అంజన్ కుమార్ గౌడ్ ,సీతారాం, సుక్య నాయక్, కబ్రు చౌహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్



పశువైద్యశాలలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డాక్టర్ నోహా

కొడంగల్, జనవరి 26 (మేజర్ న్యూస్): 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం కొడంగల్‌లో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉషశ్రీ, కడా కార్యాలయంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడీఏ శంకర్ రాథోడ్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సై జీవి.సత్య నారాయణ, మున్సిపల్ కార్యాలయం లో చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, పశువైద్యశాలలో వైద్యాధికారి డాక్టర్ నోహా, మార్కెట్ కమిటీ కార్యాలయంలో



మున్సిపల్ కార్యాలయం ముందు జాతీయ జెండా ఆవిష్కరణలో చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, కమిషనర్ బలరాంనాయక్

చైర్మన్ అంబయ్యగౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, ఇండస్ వ్యాలీ పాఠశాలలో యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు, కృష్ణవేణి పాఠశాలలో ప్రిన్సిపాల్ ఎండీ.మక్సూద్ అలీ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.






సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, నాయకులు



పీఏసీఎస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్



ఇండస్ వ్యాలీ పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు

# కుల్కచర్ల మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో.



మార్కెట్ కమిటీ కార్యాలయంలో.



వివేకానంద విగ్రహం దగ్గర.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 26):76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని,మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థలు, వివిధ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఊరు-వాడ తేడా లేకుండా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను, మహనీయుల త్యాగాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు పిలుపునిచ్చారు. అదే విధంగా మండల వ్యాప్తంగా గల గ్రామ పంచాయతీల్లో గణతంత్ర వేడుకలు ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# నవీన ఆదర్శలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



నవీన ఆదర్శలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

కొడంగల్, జనవరి 26 (మేజర్ న్యూస్): 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివీ.నరేశ్‌రాజ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాత వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆకట్టుకున్నారు. విద్యార్థులు 500 మీటర్ల జాతీయ జెండాతో పాఠశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా మీదుగా



**500 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు**

పోస్టాఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డివీ.నరేశ్‌రాజ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సంతోష, కరస్పాండెంట్ లక్ష్మీ, ఉపాధ్యాయులు జనార్ధన్, ప్రభాకర్, అతీఖ్, సం తోష్, సంగీత, శకుంతల, మేరాజ్‌బేగం, నాగేంద్రమ్మ, సనాబేగం, ఫాతీమాబేగం, అరుణజ్యోతి, అరుణ, సంగీత, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

● ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో

జాతీయ జెండాలను ఆవిష్కరించిన అధికారులు



ఎంపిడిఓ ఆఫీస్‌లో జెండా ఆవిష్కరిస్తున్న ప్రత్యేక అధికారి సత్తార్.

తాండూర్ రూరల్,మేజర్‌న్యూస్(జనవరి 26):గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రత్యేక అధికారి సత్తార్ జాతీయ జెండాను ఎగురవేశారు.అదే విధంగా పిఎసిఎస్ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ రవీందర్ గౌడ్,వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి రుద్రమూర్తి , సిడిపిఓ కార్యాలయంలో ఏసీడిపిఓ శ్రీలక్మి ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్,మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ వెంకటయ్య గౌడ్,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తారా సింగ్, ఏటీవో కార్యాలయంలో ఏటిఓ వెంకటరమణ, పంచాయతీరాజ్ కార్యలయంలో డిఇ నాగభూషణం, నందిని రెడ్డి, శ్రావణ్ కుమార్, ఇరిగేషన్ ఏఈ సాయి ప్రణీత్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు జాతీయ గీతాన్ని అలకించి,స్వాతంత్ర్య



సమరయోధులను స్మరించుకున్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

● మిట్టకంకల్, కడుమూరు పాఠశాలలకు

జిరాక్స్ మిషన్స్ అందజేసిన మొర్రి అనిల్



పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 26)ః విద్యార్థులు, విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందం పేర్కొన్నారు ఆదివారం మండల పరిధిలోని కడుమూరు గ్రామంలో 76వ, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు అనంతరం మిట్ట కంకల్ గ్రామానికి చెందిన మొర్రి అనిల్ మిట్టకంకల్ కడుమూరు పాఠశాలలకు జిరాక్స్ మిషన్స్ ను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మోసెస్, ప్రైమర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మధు, మిట్టకంకల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు పాఠశాలకు ఏ అవసరం ఉన్న తన వంతు సహాయంగా అన్ని వేళల్లో సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్యాం కుమార్, రిటైర్డ్ డిఎస్పి రాములు, ఎస్ఎంసి చైర్మన్ వెంకటస్వామి, మాజీ ఎంపిటిసిలు పోచయ్య, మాణిక్యం గౌడ్, గ్రామ పెద్దలు తదితరులు యువకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం



విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న స్వచ్ఛంద సంస్థ సభ్యులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 26)ః76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కుల్కచర్ల మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాల్విడ్‌లో విద్యార్థులు చేత నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు, స్కిట్స్, ఉపన్యాసాలు ఎంతగానో అలరించాయి. 26 జనవరి సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలకు సంబంధించిన విద్యార్థులకు బహుమతులను వెని రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ శ్రీమతి రత్నారెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 26): నందిగామ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఆదివారం భారత గణతంత్రదినోత్సవ వేడుకలను ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నందిగామ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుమతి, తాహసిల్దార్ కార్యాల యంలో తహసీల్ధార్ రాజేశ్వర్, స్థానిక పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, అంబేద్కర్ విగ్రహం వద్ద దార లింగయ్య, బిజెపి కార్యాలయం వద్ద దేపల్లె అశోక్ గౌడ్, శివాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ఆయా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల సభ్యులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ వేడుకల్లో నందిగామ మాజీ సర్పంచ్ లు జిల్లెల్ల వెంకట్ రెడ్డి, వంకాయల రామన్న, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, డైరెక్టర్ సి.నర్సింహులు, నాయకులు సి కృష్ణ గౌడ్, ఏకుల అంజయ్య, పూర్ణం శ్రీకాంత్, ఏకుల వెంకటయ్య, సదర్ శ్రీను యాదవ్, పెంటయ్య గౌడ్, ప్రభయ్య,అబ్దుల్ గని, శ్రీకాంత్ గౌడ్, బి జంగయ్య గౌడ్, పిట్టల రాములు, ఎర్రగారి రమేష్, బొమ్మ గళ్ళ నర్సింహులు, శివగళ్ళ సుమన్, తడకల జంగయ్య, జాంగారి రాములు తదితరులు పాల్గొన్నారు.

# మువ్వన్నెల జెండాతో మురిసిన చిన్నారులు

### శ్రీ హర్ష స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మువ్వన్నెల జెండాతో స్కూల్ చిన్నారులు మురిసారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ శ్రీ హర్ష టెక్నో స్కూల్ ఆవరణలో స్కూల్ చైర్మన్ ఉస్కెమూరి నిరంజన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. చిన్నారులు దేశ స్వతంత్రం కోసం పోరాడిన వీరుల త్యాగాలను గుర్తు చేస్తూ, ఆటపాటలు, నృత్యాలతో అందరిని మైమరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జల్ పల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సూర్రెడ్డి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, మస్నా రవికుమార్, నవపేట్ ఆంజనేయులు, హరికృష్ణ, నామని కృష్ణ, మహిళా సంఘం నాయకురాలు సంధ్య పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ. ఎంతోమంది స్వతంత్ర పోరాట యోధుల కృషి ఫలితమే భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉస్కెమూరి శిరీష, అకాడమిక్ డీన్ ఏ కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ వి స్వప్న, జి ఎన్ విష్ణు, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి పరస్పర పొదుపు సంఘం ఆధ్వర్యంలో జెండాను ఎగరవేసిన పాలకవర్గ సభ్యులు.

# ఘనంగా డిబ్‌డమ్ విల్లాస్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు





గండిపేట్, మేజర్ న్యూస్ (జన వరి 26) : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని లిబ్‌డమ్ విల్లాస్‌లో 76 వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సమాజ స్ఫూర్తి, సామాజిక బాధ్యతను పెంపొందించే విధంగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. అందులో భాగంగా రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. దేశ చరిత్రను ప్రస్ఫుటించేలా స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణలో చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. దీంతోపాటు క్రికెట్ టోర్నమెంట్, టెన్నిస్ టోర్నమెంట్‌లను నిర్వహించారు. విజేత లకు బహుమతులను ప్రదానం చేశారు. రక్తదాన శిభిరానికి అపూర్వ స్పందన లభించిందని నిర్వాహాకులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సామాజిక కారణాలను ప్రోత్సహించడమే కాకుండా సమాజ బంధాలను బలోపేతం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డమ్ విల్లాస్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి.మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామచంద్రరావు, కోశాధికారి రవిశంకర్ ల అవిశ్రాంత కృషి కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి దోహదపడ్డట్లు నిర్వాహాకులు తెలిపారు.

## ముడిమ్యాల సోసైటిలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) ః ముడిమ్యాల సహకార సంఘం కార్యాలయంలో 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, ఓబీసీసెల్ మండల అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, గ్రామస్థులు, డైరెక్టరు ఉన్నారు.



**కాంగ్రెస్ నాయకుల ఆద్వర్యంలో...**
76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మణికొండ కెపిఆర్ కాలనీ, హనుమాన్ నగర్‌లో జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రామక్రిష్ణారెడ్డి, కౌన్సిలర్ బుద్దొలు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

**ఆర్‌కె. సర్కిల్‌లో..**



గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మణికొండ మున్సిపల్‌లో ఆర్‌కె సర్కిల్ వద్ద వీర్ ఆర్ 4 యు సంఘం ప్రతినిధులు జెండా పండును కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిదిగా మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



**అల్కాపూర్ రోడ్డులో...**
రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని అల్కాపూర్ రోడ్ నెంబర్ 25లో మహ త్మాగాంధీ పార్కులో వెంకటేశ్వర కాలనీ అద్యక్షులు ఉపేంద్రనాథ్‌రెడ్డి ఆద్వర్యంలో వేడుకలు నిర్వహించగా పలువురు నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, ఆలస్యం నవీన్‌కుమార్, బిట్లు పద్మారావు, శ్రీకాంత్ స్వామితో పాటు కెవెస్ రెడ్డి, ఎన్‌వి.రావు, ఉత్తం కుమార్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, రజనీ, వాసుదేవరావు, ప్రదీప్‌కుమార్, ఆకుల నరేష్, ఆనంద్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకనంద యువజన సంఘం అధ్యక్షులు సామల దయాకర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 26): మండల పరిధిలోని దెబ్బడగూడ గ్రామ వివేకనంద యువజన సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఎల్మటి దేవేందర్‌రెడ్డి, జిట్టె రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటి ప్రకటించారు.అధ్యక్షులుగా సామల దయాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి సామ దీక్షిత్‌రెడ్డి,, కోశాధికారి కళ్లెం సందీప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సురసాని కిరణ్‌కుమార్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు కళ్ళెం సుధాకర్‌రెడ్డి, అమరవాది శ్రీనివాస్ గుప్త, సురసాని భూమిరె డ్డి, కళ్ళెం చెన్నారెడ్డి,ఎల్మటి అశోక్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సురసాని రవిందర్‌రెడ్డి, కళ్ళెం వినోద్ రెడ్డి, కొలను శ్యామ్ సుందర్‌రెడ్డి, సలహాదారులు కొంతం జంగారెడ్డి, అమరివాది మనోహర్, కళ్ళెం రవికాంత్‌రెడ్డి, జిట్ట రవిందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సత్తిరెడ్డి, కొలను విఙ్ఞేశ్వర్‌రెడ్డిలను ఎనుక్నున్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులకు అదించే విధంగా కృషి చేయాలి

### ★టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 26): ప్రజా ప్రభుత్వం సీఎం నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించే విధంగా కృషి చేయాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ సూచించారు. ఆదివారం గాంధీభవన్‌లో టీపీసీసీ ప్రచాక కమిటీ సభ్యులు, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కందుకూరు మండల మాజీ అధ్యక్షులు కృష్ణ నాయక్, కాంగ్రెస్ నాయకుడు కృష్ణలు మర్యాదపూర్వకంగా కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వచ్చే స్థానికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అయ్యేందుకు కృషి చేయాలని పేర్కొన్నట్లు వారు తెలిపారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26): జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో 76వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించిన జల్ పల్లి మున్సి పాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్.

## ఆయిల్ల శంకరయ్యాగౌడ్‌కు ప్రముఖుల నివాళి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 26): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన ఆయిల్ల శంకరయ్యగౌడ్ 33వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివారం ఆయన కుటుంబీకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి అధికారప్రతినిధి, తెలంగాణ పొల్యూషన్‌బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్, మార్కెట్‌కమిటి చైర్మన్ యాట గీతనర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్‌లాల్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు హాజరై శంకరయ్యకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య కుమారుడు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### ★రెపరెపలాడిన మువ్వన్నెలా జెండా



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 26) : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. మండలంలోని బోడకొండ గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ యువజన విభాగం మండల అద్యక్షుడు వనపర్తి బద్రినాథ్ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అద్యక్షుడు జాటోత్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఖస్నా నాయక్, లచ్చిరాం, నాయకులు ఓరుగంటి రమేష్, ఆంబోత్ రమేష్, జవహర్, మోతీలాల్, ప్రభాకర్, వెంకటేష్, కిషన్, తావు,కిట్టు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనకకు తగ్గదు..

- ప్రజల సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తాం
- రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- ప్రభుత్వ 4 పథకాలను చెనిగేష్‌పూర్‌లో లాంచనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిఎంఆర్.



లబ్దిదారులకు ప్రొసిడింగ్ అందజేస్తున్న ఎమ్మెల్యే బిఎంఆర్.

తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 26):తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీ పథకాలను గ్యారంటీగా అమలు పరుస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం నేటితో పూర్తి చేయడం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. ఆదివారం తాండూరు మండల పరిధిలోని చెనిగేష్‌పూర్ గ్రామంలో ఇందిరమ్మ అభయ హస్తం పథకం కింద నాలుగు పథకాలకు సంబంధించిన ప్రొసీడింగ్‌లను ఆయన ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ప్రభుత్వ పథకాలను లాంచనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదుగా గ్రామంలోని రేషన్ కార్డు 189, ఇందిరమ్మ ఇళ్లు 201 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 66, రైతు భరోసా 280 మంది లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...భూమికి, విత్తనానికి ఎలాంటి అనుబంధం ఉంటుందో.. అదే స్థాయిలో రైతుకు కాంగ్రెస్ పార్టీకి అంతంటి అనుబంధం ఉందని తెలిపారు. ప్రతీ నియోజకవర్గంలో 3,500 ఇళ్లు రైతు భరోసా, రేషన్ కార్డులు, మార్చ్ 31 దాకా రాష్ట్రంలోని ప్రతీ లబ్ధిదారుడికి అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం స్పష్టం చేశారని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులకు సంబంధించిన పత్రాలను అందించామని అన్నారు.

★ రుణమాఫీ చేశాం....

తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ చేశారని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గుర్తుచేశారు. రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకు రుణమాఫీ అందించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. సాగు ఖర్చులు పెరిగాయని, రైతు భరోసా నిధులు పెంచామన్నారు. ఏడాదికి ఎకరాకు రూ.12వేలు చొప్పున రైతు భరోసా ఇస్తున్నామని తెలిపారు. రైతుభరోసా డబ్బు లు ఆదివారం అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవు తా యని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం స్పష్టం చేశారని ఆయన పేర్కొన్నారు. భూమిలేని వారిని కూడా ఆదుకోవాలని గతంలో కూలీలు అడిగారని గుర్తుచేశారు.

★ గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదు....మేము ఇస్తున్నాం....

గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు.

★ నిరంతరం కృషి చేస్తాం..

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజలకు అందే విధంగా నిరంతరం కృషి చేస్తామని ఆయన సూచించారు. ప్రతి బీదవాడికి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, తాండూర్ మండల పార్టీ అధ్యక్షులు జన్నె నాగప్ప,తాండూరు డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ఉత్తమ్ చంద్, రాజ్ కుమార్,స్పెషల్ ఆఫీసర్ రషీద్, ఎంపీడీవో విశ్వప్రసాద్, తాసిల్దార్ తారా సింగ్, తాసిల్దార్ సందీప్, వ్యవసా య అధికారి కొమరయ్య, ఎంపీఓ ఆనంద్, పంచాయత్ రాజ్ ఏఈ నందిని రెడ్డి, పంచాయతీ కార్యదర్శిలు లాలప్ప, ఫక్రోజి, రషీద్,శ్రీనివాస్ శ్రావణ్ కుమార్, చెనిగేష్ పూర్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం గౌడ్, వెంకటేష్, రాజు గౌడ్ మల్లప్ప రాంచెంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్ప, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్ గౌడ్, రాసున్నం మలరెడ్డి, కేకే గోపాల్,నాగప్ప, చెంగో ల్ యువ నాయకు లు రాము, శరన్ బసప్ప,శేఖర్,జగదీష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తాం : కమీషనర్ నాగమణి




శామీర్ పేట, మేజర్ న్యూస్ (జనవరి, 26): 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దమ్మాయి గూడ మున్సిపాలిటీ కార్యాలయంలో మరియు అహ్మద్ గూడ వార్డు ఆఫీసులో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎ. నాగమణి జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తి మరియు ప్రజాసేవకు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రతి గృహానికి చేరవేసేందుకు మున్సిపాలిటీ యంత్రాంగం కట్టుబడి ఉంది. ప్రజాసేవలో పారదర్శకతను పెంపొందించి ప్రజల అవసరాలను తీర్చడంలో మేము నిరంతరం శ్రమిస్తాం," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, వైస్ చైర్మన్ శ్రీ నరేందర్ రెడ్డి, డి.ఈ.ఈ ఎస్. బాల మురళి, మేనేజర్ ఎ. వెంకటేశం, కౌన్సిలర్లు నాను నాయక్, నాగయిపల్లి సుజాత, సంపన్ బోల్ స్వప్న, గోగుల సరిత, గురువెల్లి వెంకటరమణ, పాండాల అనురాధ, వసుపతి రమేష్ గౌడ్, మాదిరెడ్డి నరసింహారెడ్డి, మోర మౌనిక, రామారం శ్రీహరి గౌడ్, కోఆప్షన్ సభ్యులు వహిదా బేగం, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, ప్రజా ప్రతినిధులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. జాతీయ పతాక ఆవిష్కరణ తర్వాత ప్రజలందరితో కలిసి కమిషనర్ మరియు మున్సిపల్ ప్రతినిధులు అభివృద్ధి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంపై చర్చించారు.

# 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు : నాగారంలో జాతీయ జెండా ఆవిష్కరణ



కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 26):నాగారం మున్సిపాలిటీ కార్యాలయం మరియు రాంపల్లి వార్డు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. **కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ:** "గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు. ఈ రోజు ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్యం ఇచ్చిన నాయకులను, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన యోధులను స్మరించుకోవాలి. భారతదేశ అభివృద్ధి కోసం దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం, విదేశీ వస్తువులను బహిష్కరించడం చాలా ముఖ్యమైంది. మన రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు ఇచ్చినట్లే, ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలి," అని కమిషనర్ భాస్కర్ రెడ్డి అన్నారు. **చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడుతూ:** "గత ఐదు సంవత్సరాల్లో నాగారం మున్సిపాలిటీ అభివృద్ధి సాధనలో ప్రజల సహకారం ఎనలేనిది. అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. మున్ముందు కూడా మున్సిపాలిటీని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళతాం," అని చైర్మన్ చంద్రా రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉద్యోగులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## గ్రామ గ్రామాన గణతంత్ర దినోత్సవ వేడుకలు







పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 26): భారత రాజ్యాంగం దేశానికి దిశా నిర్దేశం చేస్తుందని తాసిల్దార్ భరత్ సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి పేర్కొన్నారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే దేశానికి స్వతంత్రం సిద్ధించిందని అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో 76వ, గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ భరత్, ఎంపీడీవో ఆఫీస్ లో ఎంపీడీవో పాండు అగ్రికల్చర్ కార్యాలయంలో ఏవో తులసీరామ్ ఎంఈఓ కార్యాలయంలో సాయి రెడ్డి వెలుగు ఆఫీస్ లో ఏపీఎం బందయ్యా చన్గోముల్ (మన్నెగూడ) పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ మధుసూదన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి రోజుని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే టి ఆర్ ఆర్.

పరిగి, మేజర్ న్యూస్ (జనవరి 26):పరిగి నియోజకవర్గ పరిధిలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పరిగి మండలంతో పాటు ఇతర మండలాల్లో ప్రభుత్వ ,ప్రైవేటు కార్యాలయాలపై జాతీయ జెండాను ఆవిష్కరించి గణతంత్ర వేడుకలను జరుపుకున్నారు. పరిగి పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మ్మోహన్ రెడ్డిఅయన నివాసంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పరిగి పోలీస్ స్టేషన్ లో ఎస్సై సంతోష కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పరిగి మార్కెట్ కార్యాలయంలో జరిగిన జెండా పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై అనంతరం హై స్కూల్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న పరిగి ఎస్సై సంతోష్ కుమార్.

# అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యం

● స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



లబ్దిదారులకు ప్రొసిడింగ్‌లు అందజేస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 26)ః అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడానికి తమ సిద్దంగా ఉన్నామని స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ మండలం పెండ్లిమడుగు గ్రామంలో ప్రజాపాలనలో భాగంగా నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారంలోకి రాకముందు తెలంగాణ ధనిక రాష్ట్రం, బడ్జెట్ చాలా ఎక్కువ ఇచ్చిన అన్ని హామీలను అన్ని అమలు చేయవచ్చు అని అనుకున్నాం కానీ ప్రభుత్వం ఏర్పాటు చేశాక చూస్తే అన్ని అప్పులే, గత ముఖ్యమంత్రి పదేళ్ళలో ఏడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిండు, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇయ్యలేని పరిస్థితి ఉందన్నారు. భూమి లేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ. 12,000 అందిస్తాం.గత ప్రభుత్వం కొండలకు, గుట్టలకు, వెంచర్లకు కూడా వేల కోట్ల రూపాయల రైతు బంధు ఇచ్చింది.వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందుతుంది. ప్రస్తుతం రూ. 12,000 ఇస్తున్నాం తరువాత రూ.15,000 లకు పెంచుతాం, గత పదేళ్ళలో రేషన్ కార్డులు ఇయ్యలేదు. ఇప్పుడు అందరికీ ఇస్తాం.ఆర్థిక పరిస్థితులు మెరుగైన తరువాత కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తాం.స్వంత ఇల్లు లేకుండా, ఖాళీ ఫ్లాట్ ఉన్న పేదలకు మొదటగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. స్వంత స్థలం లేని పేదలకు ప్రభుత్వ ఫ్లాట్ ఇచ్చి ఇల్లు మంజూరు చేస్తాం రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలకు అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తాం. పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రంలో అడిషనల్ కలెక్టర్ సుదీర్, ఖీఖీం డైరెక్టర్ జాఫర్, మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖరరెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, కిషన్ నాయక్, చిగుళ్ళపల్లి రమేశ్, నారాయణరెడ్డి, బుచ్చిరెడ్డి, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అర ఎకరం వరకు ఉన్న వారిందరికి ఆత్మీయ భరోసా ఇవ్వాలి

● మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
● సరస్వతిగూడలో అబ్దిదారులకు పథకాల పత్రాలు
● మొదటి రోజే ప్రారంభోత్సవంలో రసాభస



లబ్దిదారులకు ప్రొసిడంగ్‌లు అందిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 26):రాష్ట్ర అమలు చేస్తున్న పథకాలలో అసలైన లబ్దిదారులకు అందడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదివారం మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం సరస్వతిగూడలో రైతు భరోసా 306 రైతులు, ఇందిరమ్మ ఇండ్లు 19, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 25 మంది, ఆహార భద్రత కార్డులు 40 మంది అర్హులైన లబ్దిదారులకు ప్రొసిడింగ్‌లు అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రజా పానలో దరఖాస్తులు తీసుకోవడంతో సరిపోయిందని, సర్వేలతో ప్రయోజనం ఏమి లేదని, అర్హులైన పేద ప్రజలకు సంక్షే పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హమీ జాబ్ కార్డు ఉండి అర ఎకరం ఉన్న వారందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని డిమాండ్ చేశారు. ఖాళీ స్థలం ఉన్న ఇల్లు ఎందుకు ఇవ్వలేదని అధికారులను ప్రశ్నించారు. ఎన్నికల్లో రైతు భరోసా ఎకరానికి 15 రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసి ఇప్పుడు 12 వేలు ఇవ్వడం ఏమిటన్నారు. వానకాలం పంటకు రైతు భరోసా ఎందుకు వేయలేదని సభలలో ప్రభుత్వంవద్ద సమాధానం లేదన్నారు. ఒక గుంటలో ఏమి పంట పండిస్తారని ఆత్మీయ భరోసా ఇవ్వడం లేదన్నారు. అన్ని ప్రభుత్వ పథకాలు అందేవరకు ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సంధ్యారాణి, తాహసీల్దార్ గోపాల్, ఎంపీడీవో సరిత, ఎంపివో గీత, ఎంఏవో లావణ్య, ఏపీవో రవిందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



బంజారాభవన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న మాజీ జడ్‌పిటిసి



గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్నా ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 26): కడ్తాల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలు, తాండాలలో ఆదివారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను వివిధ శాఖల అధికారులు, పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా స్థానిక బంజారా భవన్ వద్ద కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి లక్పతినాయక్‌లు జాతీయ జెండాను ఎగురవేసి స్థానిక నాయకులతో కలిసి వందన సమర్పణగావించారు. అదేవిధంగా మండల కాంగ్రెస్ కార్యాలయం వద్ద నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి వందనసమర్పణగావించారు. అదేవిధంగా మండలంలోని గ్రామాలు, తాండాలతో పాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట నిర్వహించిన వేడుకల్లో వివిధ శాఖల అధికారులు, పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయజెండాకు అవమానం

కొత్తూరు, మేజర్‌న్యూస్ (జనవరి 26) : రిపబ్లిక్ డే వేడుకల్లో గురువుల నిర్లక్ష్యం మూలంగా జాతీయజెండాకు అవమానం జరిగింది. కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తాండా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఎదుట ఆదివారం జాతీయ జెండాను ఆవిష్కరించారు.జెండా ఆవిష్కరణలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో జెండా కాస్త సగం వరకు వచ్చి ఆగిపోయి దర్శనమిచ్చింది. జాతీయ జెండా అవగతం సరిగ్గానే జరిగిందని, ఎవరు లేని సమయంలో పిల్లలు ఆడుకుంటూ తాడు పట్టి లాగారని అధికారులు సమాదానం చెబుతుండటం గమనార్హం. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులు ఎలా స్పందస్తారో వేచి చూడాలి మరి.




మల్లాపూర్ తాండా గ్రామంలో జాతీయజెండా పరిస్థితి ఇది.

## ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకున్న రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చాంద్ పాషా...



కలెక్టర్,ఎస్పీ చేతులమీదుగా ప్రశాంసపత్రం అందుకుంటున్న చాంద్‌పాషా.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి 26)ఃవికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హోంగార్డు చాంద్ పాషా విధులు నిర్వహిస్తున్నారు.క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నందుకు గాను చాంద్ పాషాకు ఉత్తమ సేవ ప్రశంస పత్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా హోంగార్డు చాంద్ పాషా సేవకు తగిన గౌరవంతో పాటు విధి నిర్వహణలో అంకిత భావంతో మరియు క్రమశిక్షణతో విధులు నిర్వహించి జిల్లాలో మంచి పేరు తీసుకుని వచ్చారని తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చాంద్ పాషాను డిపార్ట్మెంట్, బంధుమిత్రులు మరియు స్నేహితులు అభినందించారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

## జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



లబ్ధిదారులకు మంజూర్ పత్రాలు అందిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

కొడంగల్, జనవరి 26 (మేజర్ న్యూస్): ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూర్ చేస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు పథకాలను ఆదివారం కొడంగల్ మండలంలోని అన్నారం గ్రామంలో ప్రారంభించారు. ప్రభుత్వ పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూర్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందరాదని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని, అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, ఎంపీడీవో ఉషశ్రీ, ఏడీఏ శంకర్‌రాథోడ్, సీఐ శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనితాపకీరప్ప, ఉప సర్పంచ్ ప్రహ్లాద్‌రెడ్డి, నాయకులు దీపక్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మహేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కీసర పోలీసు స్టేషన్‌లో

# గణతంత్ర దినోత్సవ వేడుకలు

● జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సిఐ వెంకటయ్య



కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 26):కీసర పోలీసు స్టేషన్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. వెంకటయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇన్‌స్పెక్టర్ ఎ. వెంకటయ్య మాట్లాడుతూ:"గణతంత్ర దినోత్సవం మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు. ఈ రోజును మన ప్రజాస్వామ్య విలువలను జ్ఞాపకం చేసుకోవడానికి మరియు ప్రతి పౌరుడిగా మన బాధ్యతలను గుర్తించడానికి వినియోగించుకోవాలి. శాంతి, భద్రతను నిలబెట్టడంలో క్రమశిక్షణ చాలా ముఖ్యం," అని అన్నారు. ఈ వేడుకల్లో సబ్ ఇన్‌స్పెక్టర్లు నాగరాజు, వెంకటేష్, హరిప్రసాద్, లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ నారాయణ, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు. పోలీసు సిబ్బంది దేశభక్తి పట్ల తమ నిబద్ధతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

# తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ అవినీతి, అక్రమాలకు ఇన్ని రోజులు అడ్డుకట్ట వేశాం...

● అభివృద్ధి పేరిట అక్రమాలకు, పాల్పడి, కోర్టుల్లో కేసులు వేసింది ఆమెనే ● పట్నం చుట్టూ, పైలెట్ చుట్టూ, తిరిగి వారిని ఆగం ఆగం చేసింది ● తాండూరుకు పట్టిన శని విరగడైంది ● మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమల్‌పై కన్నెర చేసిన బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్


మీడియా సమావేశంలొ మాట్లాడుతున్న మాజీ కౌన్సిలర్స్.

తాండూరు,మేజర్‌న్యూస్ (జనవరి 26)ః తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న అభివృద్ధి పేరిట అవినీతి అక్రమాలకు పాల్పడి,తాండూరు అభివృద్ధి కి అడ్డంకి గా మారిందని, ఇన్నేళ్లుగా అక్రమాలకు అడ్డు కట్ట వేయడంతోనే అవినీతి కొద్దీ మేరకు తగ్గిందని బిఆర్ఎస్ పార్టీ కి చెందిన పలువురు కౌన్సిలర్స్ పేర్కొన్నారు. ఈ మేరకు తాండూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు స్వప్న పరిమల్‌పై పలు ఆరోపణలు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ తాజా మాజీ వైస్ చెర్మన్ దీప నర్సిములు, మాజీ కౌన్సిలర్స్ శ్రీనివాస్ రెడ్డి, రఘు, అసిఫ్, శోభ రాణి, సంగీత ఠాగూర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ....జీ మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పై మండి పడ్డారు. తాను చేసే అభివృద్ధి కి అడ్డు పడ్డారని, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మంచి వారు అని వెంట ఉన్నవారితోనే ఓటమి చెందారు అని స్వప్న పేర్కొనడం పూర్తిగా తప్పు అని వీరు అన్నారు. ఆమె చేసే అభివృద్ధి కి తాము ఎప్పుడు అడ్డు పడలేదు అని అభివృద్ధి పేరిట అవినీతి అక్రమాల కు పాల్పడకుండా మాత్రమే అడ్డుకున్నాం అని అన్నారు. అభివృద్ధి జరగకుండా కోర్టులల్లో ఆమెనే కేసులు వేసింది అని అన్నారు. ఇప్పటికే అభివృద్ధి పేరిట పెద్ద మొత్తంలో నిధులు దుబారా చేసింది అని అన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తెచ్చిన నిధులతోనే ఇప్పుడు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అని అన్నారు. అడ్డమైన బిల్లు లు పెట్టి నిధులు డ్రా చేసింది అని అన్నారు. అప్పట్లోనే ప్రతి వార్డుకు ఒక్క కోటికి పైగా కోట్ల రూపాయల నిధులు వచ్చాయి అని అన్నారు. చిలుక వాగు అభివృద్ధి కి నేను సొంతంగా ఎనిమిది లక్షలరూపాయలు ఖర్చు చేయగా ఆ నిధులు డ్రా చేసుకుంది అని మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు లోని 36వార్డుల్లో ఎక్కడ ఆమె మళ్ళీ నిలబడిన నేను పోటీగా నిలబడి ఒడిస్తా అని దమ్ముంటే పోటీలో ఉండాలి అని శ్రీనివాస్ రెడ్డి సవాల్ చేశారు. రాజకీయ బిక్ష పెట్టిన ప్రభుత్వ చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి పేరు కూడా చదవక పోవడం బాధాకరం అని అన్నారు. గతంలో మహేందర్ రెడ్డి,రోహిత్ రెడ్డి ల చుట్టూ తిరిగి వారిని ఆగం ఆగం చేసింది అని ఇప్పుడు కొత్తగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చుట్టూ తిరుగుతుంది అని ఎద్దేవా చేశారు. మున్సిపల్ కాలపరిమితి పూర్తి కావడంతో తాండూరు కు పట్టిన శని విరగడై నది అని వారు చెప్పారు. ఒక్కసారి మోసపోయిన ప్రజలు ఇక దూరంగా పెట్టాలి అని వారు కోరారు.

# మండలంలో జిల్లా ఉత్తమ అధికారులుగా ముగ్గురు ఎంపిక


జిల్లా ఉత్తమ ఎంపీడీవోగా రామకృష్ణ నాయక్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జనవరి 26)ః76 గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ సేవలు అందించిన ముగ్గురు అధికారులను కుల్కచర్ల మండలం నుండి ఎంపిక చేశారు. కుల్కచర్ల మండలంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఉత్తమ ఎంపీడీవోగా రామకృష్ణ నాయక్, గిరిజన ఆశ్రమ పాఠశాల గృహ ప్రత్యేక అధికారినిగా బండవెల్కిచర్లలో విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మి ఎంపికయ్యారు. అదేవిధంగా గిరిజన బాలుర ఉత్తమ హాస్టల్ వార్డెన్‌గా ముజాహిద్ పూర్‌లో విధులు నిర్వహిస్తున్న గోవింద్ ఎంపికయ్యారు. వీరికి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ప్రతిక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి చేతుల మీదగా ప్రశంస పత్రాలు అందించారు. అదేవిధంగా జిల్లా సాంస్కృతిక పోటీలలో బండవెల్కిచెర్ల విద్యార్థినులు మొదటి బహుమతి సాధించారు.


జిల్లా ఉత్తమ వార్డెన్‌గా గోవింద్.


గిరిజన ఆశ్రమ పాఠశాల ఉత్తమ ప్రత్యేక అధికారినిగా వరలక్ష్మి


సాంస్కృతిక పోటీల్లో జిల్లా ఉత్తమ బహుమతి పొందిన బండవెల్కిచర్ల విద్యార్థులు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు పథకాలు ప్రారంభం

● లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించిన పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్



లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందిస్తున్న అధికారులు.

కోటపల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26): 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించు కొని 26 జనవరి రోజున కాంగ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు ఎన్నికలలో ఇచ్చిన హామిల్లో భాగంగా 4 పథకాలను ప్రారంభించింది. ఇందులో భాగంగా మండల లోని కంకణాలపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ అధ్యక్షతన మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, మండల ప్రత్యేక అధికారి అశోక్ కుమార్, గ్రామ ప్రత్యేక అధికారి వేణుమాధవ్, ఎంపీడీవో డానియల్, తహసిల్దార్ శ్రీనివాస్,వ్యవసాయ అధికారి కరుణాకర్ లు కంకణాలపల్లి గ్రామానికి కొత్తగా మంజూరైన 34 రేషన్ కార్డులు,57 ఆత్మీయ భరోసా లబ్ధిదారుల కు ఎంపిక చేసిన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందించగా, 219 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పేదవాడికి న్యాయం చేస్తామని, లబ్ధిదారుల పేర్లు ప్రస్తుతానికి ఉన్న లిస్టులో లేని వారు ఎవరైనా ఉంటే మళ్ళీ దరఖాస్తులు చేసుకోవాలి అన్నారు. ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కు అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా పథకాలను అందిస్తామని అన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్.

## అంకిత స్వచ్ఛంధ సంస్థ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు

పరిగి,మేజర్ న్యూస్ (జనవరి 26)ః76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పరిగి పట్టణంలోని అంకిత స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు పి.చంద్రయ్య హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంకిత సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్, ఆర్ సి ఎఫ్ అనంత్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్, పులిందర్, జన్ సతిలు సంజీవ రావ్, నర్సింలు, విజయలక్ష్మి, సాయి తేజ, కృష్ణ, వెంకటయ్య, అర్చన తదితరులు పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న పరిగి మాజీ జడ్పీటీసీ సభ్యులు చంద్రయ్య.


గణతంత్ర వేడుకలో పాల్గొన్న అంకిత సంస్థ సిబ్బంది.

## తాండూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

● హాజరైన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు,మేజర్ న్యూస్ (జనవరి 26)ఃతాండూరు పట్టణంలో ఆదివారం నాడు 76వ గణ తంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, మున్సిపల్ చెర్మన్ స్వప్న, డీసీసీబీ వైస్ చెర్మన్ రవి , నేతలు మురళీ కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాల దగ్గర ఆయా శాఖ ల అధికారులు, ఆయా పార్టీలకార్యాలయాల దగ్గర ఆయా పార్టీ ల నేతలు పాల్గొని జెండాను ఆవిష్కరణ చేశారు.

## అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 26) : పోచారం మున్సిపల్ దాదాపు రూ.1కోటీ 65లక్షల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆదివారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. నారపల్లి 17వ వార్డు పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణం, ఎస్ఎల్ఎన్ఎస్ కాలనీ 3వ వార్డు పరిధిలో వైకుంఠధామం, 11వార్డు పరిధిలో ఎస్టీ వైకుంఠ ధామం, భూగర్భ డ్రైనేజీ నిర్మాణం, అన్నోజిగూడ 5వ వార్డు పరిధిలో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు, ఇస్మాయిల్ ఖాన్ గూడ 1వ వార్డు పరిధిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మొత్తం రూ.1కోటి 65లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు సుర్వి సుధాలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, సుర్వి రవీందర్ గౌడ్, చింతల రాజశేఖర్, నల్లవెల్లి లక్ష్మి శేఖర్ ముదిరాజ్, నాయకులు చిన్న నర్సింహులు గౌడ్, ఆకిటి బాల్‌రెడ్డి, అబ్బవతని నరసింహా, నర్రి కాశయ్య, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, కొంతం శంకర్ రెడ్డి, రాంరెడ్డి, గొంగళ్ళ బాలేష్, బొక్కా బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే కాలె యదయ్య

-కాంగ్రెస్ నాయకులకే పథకాలు ఇస్తున్నారని గ్రామస్తుల ఆరోపణ





చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26): ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పథకాలను ఆదివారం మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో ప్రారంభించి లబ్దిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంతో పాటు రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం అమలు చేసిందన్నారు. మరో నాలుగు పథకాలు అమలు చేయనున్నట్లు రైతుభరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులందరికి రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబింధు, ఏవో శంకర్‌లాల్, మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీద పెంటయ్యగౌడ్, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాండు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకులకే పథకాలు ఇస్తున్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పథకాలు కాంగ్రెస్ నాయకులకు ఇస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదివరకు ఇండ్లు ఇచ్చిన లబ్దిదారులకు మరోసారి ఇవ్వడం ఏమిటని మండిపడ్డారు. అర్హులైన పేదలకు పథకాలు ఇవ్వకుండా వారికి నచ్చిన వారి పేర్లు రాశారని మాజీ సర్పంచ్ రాజశేఖర్‌పై మండిపడ్డారు. సర్పంచ్ స్పందిస్తూ విడతల వారిగా అందరికి అర్హులైన ప్రతి ఒక్కరికి వస్తాయన్నారు. మొదటి విడతలో కొంతమంది మాత్రమే వచ్చాయన్నారు. ప్రభుత్వ పథకాలు తమకు అందడం లేదని ఆందోళన చేస్తున్న గ్రామస్తులను పోలీసులు కలగజేసుకుని వారిని సముదాయించేందుకు ప్రయత్నం చేశారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలలో జాతీయ పతాకం ఆవిష్కరణ





కందుకూరు,మేజర్‌న్యూస్: (జనవరి 26): 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు,పాఠశాలలు,కళాశాలలో ఘనంగా జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంపై ఆర్డీ జగదీశ్వర్‌రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు. తాహాసీల్దార్‌కార్యాలయంపై తాహాసీల్దార్ కె.గోపాల్, ఎంపిడిఓ కార్యాలయంపై ఎంపీడీవో సరిత జెండాను ఎగురవేశారు.మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీయం కవిత జాతీయ పతాకం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సీసీలు రాజు, మాదవి, నర్సింహ్మా, యాదగిరి, ప్రభాకర్, ధనలక్ష్మీలు పాల్గొన్నారు. ★పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ జెండా ఆవిష్కరించారు.వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి,హెచ్‌డీబీసీసీబి డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు నర్సింహ, పర్వతాలు, అంజమ్మ, యశోద, నాయకుఉ జయేందర్, దర్శన్‌రెడ్డి, యాదయ్యచ కార్యదర్శి నిమ్మ యాదగిరిరెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

★పోలీస్టేషన్‌లో సి.ఐ కె.సీతారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

★నోబుల్ హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ బైరు కొండల్ రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు.

★శ్రీనికేతన్ హైస్కూల్‌లో జాతీయ పతాకం ఎగుర వేసిన ప్రిన్సిపల్ మట్ట శేఖర్ గౌడ్.

★నేదునూరు యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, శ్రీనివాస్, రాకేష్ గౌడ్, గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

★కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జాతీయ పతాకం విష్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, కృష్ణ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సులేమాన్, నాయకులు ఎండి అఫ్జల్‌బేగ్, డిల్లీ శ్రీధర్, వెంకటేష్ గౌడ్, సుధాకర్‌రెడ్డి, అజీజ్, రాజశేఖర్‌రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

★కొత్తూర్ సామాజిక గ్రంథాలయంలో చైర్మన్ టి.శ్రీనివాస్ జాతీయ పతాకం ఆవిష్కరించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



★నేదునూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ శర్మ జాతీయ పతాకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయయులు అబ్దుల్లా,విజయమోహన్‌రెడ్డి, సురేష్, కృష్ణ గోల్లరి, శ్రీవాణి, కరుణాకర్, వెంకటేషం, డాక్టర్ ఎండి బబషీర్ సర్వర్, శ్రీశైలం, విద్యార్థులు పాల్గొన్నారు.



## చలో మహేశ్వరం విజయవంతం చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 26): లక్షల డప్పులు, వేయ్యి గొంతులు కార్యక్రమంలో భాగంగా 28 న మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా చలో మహేశ్వరం పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివారం గోడ పత్రిక విడుదల చేశారు. కార్యక్రమంలో దండు నాగరాజు, బాల్‌రాజ్, మంద సంజీవ, పోచయ్య, మైసయ్య, దండు ప్రభాకర్, భాస్కర్, సురేష్, శేఖర్, వెంకటేష్, సంపత్, శ్రీనివాస్, రాములు, నర్సింహ, ప్రేమ్‌నాథ్, శ్రీదర్, బీజేపీ నాయకులు బూర దిలీప్ గౌడ్, ముద్దగౌని శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ లో గణతంత్ర వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):నారాయణ స్కూల్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో జి ఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. స్కూల్ విద్యార్థులు దేశ చరిత్రను తెలిసేలా కళా నైపుణ్యాన్ని ప్రదర్శించి అబ్బురపరిచారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఎస్ రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ స్నేహ, హరిత, ఈ ఛాన్స్ కోఆర్డినేటర్ వాణి, అకాడమిక్ డీన్ హరిబాబు, ఏవో రవిబాబు, స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువన్ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ యువన్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు వివిధ వేషాధారణలతో ఆటపాటలతో అందరినీ అలరించారు. మంచి ప్రదర్శన అందించిన విద్యార్థులకు యువన్ స్కూల్ చైర్మన్ తాటి మహేష్, డైరెక్టర్ కం, ప్రిన్సిపల్ తాటి సుజాత, కో డైరెక్టర్ సుమ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మామిడిపల్లిలో ఘనంగా ఇర్లగండి మైసమ్మ బోనాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి26):మామిడిపల్లి గ్రామం ధనగుట్ట దేవాలయంలో ఆదివారం ఇర్లగండి మైసమ్మ బోనాల ఉత్సవాల సంబరాలు అంబరాన్నంటాయి. బోనాల ఉత్సవాల సందర్భంగా, ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలతో తలపై బోనాలతో డప్పు చప్పుళ్ళు,పోతరాజుల విన్యాసం, యువకుల నృత్యాల మధ్య ఊరేగింపు ముందుకు సాగింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.బోనాల వేడుకల సందర్భంగా మామిడిపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.బోనాల ఉత్సవాలలో మామిడిపల్లి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శివాజీ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించిన కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, ఏనగండ్ల శ్రీధర్ గౌడ్, గుండు నర్సింగ్, మనోజ్ కుమార్ తదితరులు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):పహాడీ షరీఫ్ విద్యుత్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా, జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించిన విద్యుత్ అధికారులు, సిబ్బంది, కార్మికులు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్...
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్



లబ్ధిదారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఏఎంసీ చైర్మన్ నరసింహులు యాదవ్.



పౌన్నాల్ గ్రామంలో లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్.

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి, 26)ఃఅర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కాంగ్రెస్



మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేస్తున్న ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్.

నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ అన్నారు. ఆదివారం మూడు చింతల పల్లి మండలం కేశవరం, శామిర్ పేట మండలం పౌన్నాల్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి, అమలు చేసిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల పథకాల ప్రక్రియ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృతంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో దూసుకెళ్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వం పది సంవత్సరాలు రేషన్ కార్డు నమోదు చేసుకునే అవకాశం లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన పథకాల పత్రాలను అందజేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నీరజ, ఎంసీ పల్లి తాసిల్దార్ వెంకట నరసింహారెడ్డి, శామిర్ పేట తాసిల్దార్ యాదగిరి రెడ్డి, ఎంపీడీవో వత్సల దేవి, డిటి నాగ జ్యోతి, మేడ్చల్ ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గోనే హనుమంత్ రెడ్డి,మహేందర్ యాదవ్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, బండి జగన్నాథం, దోసకాయల వెంకటేష్, గుర్రం బస్వ రెడ్డి, యూసఫ్,పౌన్నాల మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శివారెడ్డిపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం

దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 26)ః దోమ మండలపరిధిలోని శివారెడ్డి పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులను స్థానిక నాయకులు, అధికారులతో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం లబ్దిదారులకు గుర్తింపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను గ్యారెంటీగా అమలు చేస్తున్నాం, ఆర్ టీ సి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నాం, 500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని అన్నారు. ఏళ్ల తరబడి పేదలు నోచుకోని రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా తో పాటు రైతులకు ఎకరాకు ఆరువేల రూపాయల చొప్పున రెండు దఫాలుగా రైతు భరోసా నేటి నుంచి అందిస్తున్నాం అని, స్వగ్రామం శివారెడ్డిపల్లిలో ఈ పథకాలను ప్రారంభించడం సంతోషంగా ఉందని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక అర్హత గల వారికి ఈ పథకాలన్నీ



అందుతాయి అని ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోడి ఎస్ ఓ హనుమంతు రావు,దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి,ఎంపీడీఓ మహేష్ బాబు, తహశీల్దార్ పురుషోతం, వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు, ఎంపీఓ సోమలింగం,ఏపీఎం దస్తయ్య,జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ జకటి వెంకటయ్య,మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు మండలంలో ఘనంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు...

- విద్యార్థులచే స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ



మల్కాపూర్ హైస్కూల్‌లో....

తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 26):తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్,చెంగోల్,జిన్‌గుర్తి, అయినెల్లి, సిరిగిరిపెట్,కొత్లాపూర్ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ మోడల్ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి జెండాను ఆవిష్కరించారు.మల్కాపూర్‌లో ప్రిన్సిపల్ భవ్య నాయక్, మల్కాపూర్ హై స్కూల్ ప్రధానో



మల్కాపూర్ మోడల్ హై స్కూల్‌లో...



మల్కాపూర్ యుపిఎస్‌లో...

పాధ్యాయులు వైద్యనాథ్, జినుగుర్తి యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు నాగప్ప, సిరిగిరి పేట్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి, కొత్తలాపూర్ ప్రధానో పాధ్యాయులు జొన్నల వినోద్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులచే స్వాతంత్ర సమరయోధుల వేషధారణతో నృత్య ప్రదర్శనలు నిర్వహిం చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు.




జినుగుర్తి పాఠశాలలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయుడు నాగప్ప.

## ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 26)ః మండలంలోని తహసిల్దార్ కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయం ప్రభుత్వ స్కూల్‌లో వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పోలీస్ స్టేటన్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించరు. ఈ సందర్భంగా జాతీయ జెండాను తహసిల్దార్ కార్యాలయం లో గాయత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గాయత్రి ఎంపీడీవో శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు వెంకట్రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షులు వెంకట్ రెడ్డి, జంగం వీరన్న, మాజీ ఎంపిపి పటేల్ విజయ్ కుమార్, మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప, మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ శిరీష, రమేష్, కొడంగల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, దౌల్తాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓలిగిరి మహిపాల్, పిఎసిఎస్ చైర్మన్ శేరి వెంకట రెడ్డి, వైస్ చైర్మన్ నర్సింలు, ఆర్ఐలు తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 26)ః మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు శ్యామ్ సుందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వెంకట్రావు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షులు వెంకట్ రెడ్డి. జంగం వీరన్న.మాజీ ఎంపిటిసి మంజుల దస్తప్ప మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి మాజీ సర్పంచ్ శిరీష రమేష్ కొడంగల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ దౌల్తాబాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓలిగిరి మహిపా ల్. అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు మలే అంజి సూరారం సాయిలు పల్లె వీరేష్.చందు.మధు. మహిపాల్ వెంకటప్ప రాజు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రారంభించిన ట్రైనింగ్ కలెక్టర్ ఉమా హారతి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 26)ః మండల కేంద్రంలోని నందారం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డ్స్ ఇందిరమ్మ ఇల్లు నాలుగు పథకాలను ట్రైనింగ్ కలెక్టర్ ఉమా హారతి ప్రవేశపెట్టారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొజిడింగ్ కాపీలను అందజేశారు. అదేవిధంగా రేషన్ కార్డ్ లబ్ధిదారులకు రేషన్ కార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ ఉమా హారతి తహసీల్దార్ గాయత్రి ఎంపీడీవో శ్రీనివాస్ ఆర్ఐలు ఎస్ఐ రవిగౌడ్ ఏఈవో శ్రీదేవి అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యమిత్రుడి కుటుంబానికి మిత్రబృందం రూ.లక్షా 5వేల ఆర్థిక తోడ్పాటు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 26):మాడ్గుల మండలం దుబ్బతాండకు చెందిన రామావత్ శ్రీను ఇటీవలే అకాలమృతికి గురయ్యాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న తన బాల్యమిత్రులైన మాడ్గుల జడ్‌పిహెచ్‌ఎస్ 2001-02 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన మిత్రబృందం ఆదివారం దుబ్బతాండకు చేరుకొని శ్రీనునాయక్ కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాల్యమిత్రులంతా స్వచ్ఛందంగా సమకూర్చుకున్న లక్ష రూపాయలను తమ స్నేహితుడి కుమార్తె పేరున బ్యాంకులో డిపాజిట్ చేసి 5వేల రూపాయల నగదును శ్రీనునాయక్ కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా మిత్రుబృందం సభ్యులు మాట్లాడుతూ తమ చిన్ననాటి స్నేహితుడు అకాలమృతికి గురవ్వడం కలిచివేసిందని, ఆయన కుటుంబానికి తోచిన విధంగా అండగా నిలువాలని ఆర్థిక తోడాపటునందించినట్లు తెలిపారు. తమ స్నేహితుడు శ్రీనునాయక్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా తమ కుటుంబానికి అండగా నిలిచిన మిత్రుందంకు శ్రీనునాయక్ కుటుంబసభ్యులంతా కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తమ చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక తోడ్పాటునిచ్చిన మిత్రబృందాన్ని తాండవాసులంతా అభినందించారు. ఈ కార్యక్రమంలో మిత్రబృందం సభ్యులు సూధిని శరత్‌రెడ్డి, అంజయ్య, రవీందర్, ప్రశాంత్, శ్రీకాంత్, కరీం, వినోద్, శ్రీశైలం,వెంకటేష్, వాలు, దేవీలాల్, కృష్ణయ్య, తాండవాసులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## భవిష్య స్కూల్ ఆధ్వర్యంలో 100 మీటర్ల జాతీయ జెండా ర్యాలీ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా, భవిష్య స్కూల్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులు, 100 మీటర్ల జాతీయ జెండాను ర్యాలీగా నిర్వహించారు. భవిష్య స్కూల్ ఆవరణలో ఉదయం జాతీయ జెండాను ఎగరేసి, విద్యార్థులచే జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు దేశ స్వతంత్రం కోసం పోరాడిన వీరుల చరిత్రను వివిధ వేషధారణలో ప్రదర్శించిన ప్రదర్శనలు అలరించాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శిల్ప, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీరామ కాలనీ భగత్ సింగ్ విగ్రహం వద్ద బిజెపి నాయకులు గణపతి చించోలే, శాంత్ కుమార్, నాగార్జున, అప్పం కృష్ణ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ భరతమాత విగ్రహం వద్ద 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నవభారత కార్మిక యూత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించిన నాయకులు.



ఎంపీడీవో కార్యాలయం లో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో శైలజారెడ్డి

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



శ్రీనగర్ కాలనీలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మాజీ మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు

మహేశ్వరం,మేజర్‌న్యూస్ (జనవరి 26): మహేశ్వరం మండలంతోపాటు తుక్కుగూడ మున్సిపాలిటీలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆదివారం గణ తంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి గ్రామ గ్రామన ప్రభుత్వ ప్రైయివేట్ కార్యాలయలతో పాటు వివిధ రాజకీయ పార్టీ కార్యాలయలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.



తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయలంలో జెండాకు వందనం చేస్తున్న కమీషనర్ వాణీ, చైర్ పర్సన్ హేమలతరాజుగౌడ్, కౌన్సిలర్

# ఘనంగా ప్రారంభమైన శ్రీరుద్ర చండీ యాగం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 26): మండలంలోని దాసర్లపల్లిలో బహ్మశ్రీ వేద రేవల్లి రాజు శర్మ ఆధ్వర్యంలో శ్రీ రుద్ర సహిత శత చండీ యాగం ఘనంగా ప్రారంభం అయింది. మోదటి రోజు 108 యజ్ఞ గుండములతో శత చండీ యాగంలో భక్తులు పాల్గొన్నారు.



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్, నాయకులు దూడల సుధాకర్ గౌడ్ పాల్గొని విద్యార్థులకు మన దేశ చరిత్రను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గండిపేట్ మండల పరిధిలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 26) : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హిమగిరినగర్ కాలనీలో జెండా ఆవిష్కరిస్తున్న కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ నేత, కాలనీ మాజీ అధ్యక్షులు నర్సింగ్‌రావు ముదిరాజ్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కాట సాయిబాబా గౌడ్, సీనియర్ నాయకులు అంతారం సుధాకర్, జై మాతాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం గోపాల్, ఉపాధ్యక్షుడు ముక్కగాల రోహిత్‌రాజ్, ప్రధాన కార్యదర్శి భీమగోని అంకుష్‌గౌడ్, భీమగోని అభిలాష్‌గౌడ్, యోగేందర్, అమర్ సాయి, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.



బీజేఎంసీ ఏడవ వార్డులో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ ఇతర నాయకులు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. జెండాను ఆవిష్కరించారు. కౌన్సిల్ సభ్యుల పదవీ కాలం ఆదివారంతో ముగియడంతో నిర్వహించిన వేడుకల్లో కౌన్సిల్ సభ్యులు, అధికారులు,సిబ్బంది కలిసి అల్పాహారం చేశారు.



గణతంత్ర దినోత్సవ వేడుకలను నార్సింగి మున్సిపాలిటీ లో మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌లు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బీ.యాదమ్మ, డి.రేఖ, అరికె దుర్గేష్, శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, జి.అరుణ జ్యోతి, పత్తి ప్రవీణ్, కే.లక్ష్మి ప్రవళిక, గోపాల సునిత, అమరేందర్‌రెడ్డి, విల్మే విజేత, ఆదిత్యరెడ్డి, లంకల పద్మా, జి.వెంకటేష యాదవ్, ఉషారాణి, కే.నరేష్ కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మెన్ వే ణుగౌడ్, మార్కెట్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పీ అండ్ టీ కాలనీలో నిర్వహించిన జెండా ఆవిష్కరణలో పాల్గొన్న రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మెన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 26) : : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ కార్పొరేటర్‌గా ఐదు సంవత్సరాల పదవి కాలం ముగియడంతో కార్పోరేషన్ కమిషనర్ అధ్యక్షతన నిర్వహించిన సన్మాన, వీడ్కోలు కార్యక్రమంలో కార్పోరేటర్లు మహేందర్‌గౌడ్, సాగర్‌గౌడ్‌లతో కలిసి పాల్గొన్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

# రాజ్యాంగం అమలుకు ప్రశ్నించే తత్వం ఉండాల్సిందే...

**● మాజీ సర్పంచ్‌ల సంఘం నేత కె. రాజిరెడ్డి**



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 26)ః రాజ్యాంగం అమలు పూర్తి స్థాయిలో అందాలంటే ప్రతి పౌరుడు ప్రశ్నిస్తూ ఉండాల్సిందేనని అందుకు పాఠశాల స్థాయిలో విద్యార్థులను ప్రోత్సాహించాలని దోమ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి సూచించారు. ఘనతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం దోమ జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. స్వతంత్రం వచ్చి డెబ్బై ఐదు ఏళ్ళు వచ్చిన ఇంకా ఆశించిన స్థాయిలో ఫలాలు అందడం లేదనిఅందుకు కారణం దేశ రాష్ట్ర శాసన చట్టం సభ్యుల నిర్లక్షమేనన్నారు విద్యార్థులు కష్టపడి చదివితే ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో అనేక అవకాశాలు ఉంటాయని రాజిరెడ్డి విద్యార్థులకు సూచించారు. మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య మాట్లాడుతూ విద్యార్థులు భవిషత్తులో బాగుపడాలి అంటే ఉపాధ్యాయులు చెప్పిన విదంగా శ్రేద్దగా చదువుకోవాలి అన్నారు. ప్రధానోపాధ్యా యులు ఆంజనేయులు,మాట్లాడుతూ విద్యార్థుల బాగు కోసం మా ఉపాధ్యాయ బృందం తో కలిసి ఉత్తమ ఫలితలా కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. విశ్రాంత ఉపాధ్యాయులు సి.బుచ్చిరెడ్డి,పదవ తరగతి లో పది కి పది పాయింట్స్ సాధిస్తే పదివేలు ఆర్థిక సహాయం ప్రకటించి అడ్వాన్స్ గా పది వేలు ప్రధానోపాధ్యా యులకు అందించారు.కో ఆప్షన్ ఖాజాపాషా పూర్వ విద్యార్థులు రమేష్ బోస్ రమేష్, శీను భీమయ్య లు ఉపాధ్యాయులను సన్మాంచి బహుమతులు అందజేశారు.అంతకు ముందు గ్రామపంచాయతి తో పాటు పలు జెండా పండగ ఆవిష్కరణ కార్యక్రమల్లో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావడం అభినందనీయం

**● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 26) : మున్సిపాలిటీ అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావడం అభినందనీయమని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సాయి నగర్ ఫైస్-2లో దాదాపు అంచనా వ్యయం రూ.3లక్షలతో దాతల సహకారంతో నిర్మించిన భూగర్భ డ్రైనేజీ ఆదివారం దాతలో కలసి కొబ్బరి కాయ కొట్టి చైర్మన్ ప్రారంభించారు. ఈ మేరకు కొండల్ రెడ్డి మాట్లాడుతూ సాయి నగర్ ఫైస్-2 కాలనీలో భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకు కాలనీలోని దాతలు ముందు రావడం అభినందనీయమని అన్నారు. మున్సిపాలిటీలోని ప్రతి కాలనీలో అసోసియేషన్ సభ్యులు కాలనీలోని మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. కాలనీ దాత నారాయణను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ చింతల రాజశేఖర్, నాయకులు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, ఆకిటి బాల్‌రెడ్డి, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



భూగర్భ డ్రైనేజీని కొబ్బరి కాయ కొట్టి ప్రారంభిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

# బొంపల్లిలో 76వ గణతంత్ర్య వేడుకలు



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 26)ః దోమ విద్యాధికారి వెంకట్ అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంపల్లిలో జరిగిన 76వ గణతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో జాతీయ పతాక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థి కె.సతీష్ పాఠశాల కు రూ. 20000 విలువ గల అహుజ కంపెనీ సౌండ్ సిస్టంను 10వ తరగతి విద్యార్థులకు రైటింగ్ పాడ్ లను బహుకరించడం జరిగింది. అదే విదంగా ఆర్ రాములు మాజీ ఎంపీటీసీ గత సంవత్సరనీ 10వ తరగతిలో పాఠశాల ఫస్ట్ వచ్చిన విద్యార్థి జువేరియా కు రూ. 5000/- నగదు బహుకరించడం జరిగింది. రాకంచెర్ల మాజి సర్పంచ్ పెంటయ్య 60 రైటింగ్ పాడ్ లను విద్యార్థులకు బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొని విజయవంతం చేశారు.



యుపియస్ దోమ మండల పరిధిలో ని బాస్ పల్లి పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన పిఎస్‌సిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి. ఈ కార్యక్రమంలో బాస్ పల్లి మాజీ సర్పంచ్ అనంతయ్య ప్రధానోపాధ్యాయులు రాములు గ్రామ కార్యదర్శి రవి తదితరులు ఉన్నారు. **దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 26)ః**

# మందకృష్ణకు మద్దతుగా కదిలిన దండోర





పూడూర్ మేజర్ న్యూస్ (జనవరి 26)ః ఏబిసిడి ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని హైకోర్టు న్యాయవాది క డ ం వ ం ూ ర ం ఆనందం, జేఏసీ చైర్మన్ వెంకటయ్య అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వ ం న ్న గ ూ డ చౌరస్తాలో అన్ని గ్రామాల మాదిగ దండోరా సంఘాల నాయకులతో కలిసి వికారాబాద్లో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సన్నాహక సమావేశానికి భారీగా తరలివచారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డబ్బులు వేల గొంతుకల సమావేశానికి మద్దతు ఇవ్వాలని తెలిపారు ఇది మాదిగల ఆత్మగౌరవం పోరాటమని మాదిగ సోదరులంతా చీమలదండులాగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు నాయకులు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో'స్ భవన్‌లో ఘనంగా గణతంత్ర వేడుకలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 26)ః జిల్లా టీఎన్జీవోస్ భవన్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవోస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు బి. రవి ప్రకాశ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో శశికాంత్, శామ్యూల్ పాల్, భరత్ కుమార్, నజీమా, అరుణ శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తూముకుంట మున్సిపాలిటీలో

# ఘనంగా గణతంత్ర వేడుకలు...



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి, 26): 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తూముకుంట మున్సిపాలిటీ కార్యాలయంలో ఆదివారం చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. కమిషనర్ ఆర్.వెంకట్ గోపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కమిషనర్‌ను చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, వార్డ్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



చైర్మెన్,వైస్ చైర్మెన్,కౌన్సిలర్లను సన్మానిస్తున్న కమిషనర్ వెంకట గోపాల్.

## సీసీ రోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న
**16వ వార్డ్ కౌన్సిలర్ ఈ. ఉమా శ్రీనివాస్.**

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి, 26): తుముకుంట మున్సిపాలిటీ 16వ వార్డును ఉత్తమంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కౌన్సిలర్ ఉమా శ్రీనివాస్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్ కాలనీలో ఆదివారం రూ.12 లక్షల నిధులతో సీసీ రోడ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఈ. శ్రీనివాస్ ముదిరాజ్ (గోల్డ్ శ్రీను), టీచర్ నరసింహారెడ్డి, ఆర్. శోభ, ఆర్. నారాయణ, గౌడుగు బాలకృష్ణ, బుర్ర కృష్ణ, సి. వెంకట్, జె. భిక్షపతి, బుర్ర టింకు, ఎం. బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో

# గణతంత్ర దినోత్సవ వేడుకలు



కొడంగల్, జనవరి 26 (మేజర్ న్యూస్): కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాత, జాతిపిత గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఝాన్సీ లక్ష్మీబాయి తదితర జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వంశీ మాట్లాడుతూ చిన్నారులు దేశ భవిష్యత్తుకు పునాదులు అని, దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్..

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) : 76వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్, మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతరాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున గణతంత్ర్య దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. బాబా సాహేబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహనీయుల అడుగుజాడల్లో నడిచి వారి కళలాను సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీది పెంటయ్య, వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి, అంబేద్కర్ సంఘం సభ్యులు బురాన్ విఠలయ్య, గజ్జెల రాంచంద్రయ్య, మద్దెల జంగయ్య, బురాన్ నరేష్, సున్నపు రమేష్, తలారి శివకుమార్, వెంకటేష్, పద్మారావు, అజయ్, ప్రవీణ్, సురేష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మణికొండలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 26 ):మణికొండ మున్సిపల్ పరిదిలో పలు కాలనీలలోని గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌లోని అల్కాపూర్ రోడ్‌నెంబర్ 4 యందు స్వామి వివేకానంద పార్కులో వయోజన స్నేహ బృందం సభ్యులు గంగాధర్, సత్యకుమార్, న రసింహస్వామి, రంగనాయకులు, సింగం శ్రీనివాస్, రమణ రెడ్డి, జితేందర్, సుధాకర్, విజయ్‌కుమార్, రాజిరెడ్డి, బిఆర్‌రెడ్డి, రాము, ప్రమోద్‌శర్మ, కృష్ణ ఆద్వర్యంలో జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ 4 సహాయోగ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు, బోడ్డు శ్రీధర్, నారోత్తం సింగ్ మోహన్, నిర్మల్ చంద్ గోలెచా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 26 ):నెక్నాంపూర్, లాలమ్మ గార్డెన్ పరిదిలో.. 76వ రిపబ్లిక్ డే సందర్భంగా మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ నేతృత్వంలో వేడుకలు నిర్వహించగా మణికొండ వర్కింగ్ ప్రసిడెంట్ కుంబగళ్ల దనరాజ్ ఆద్వర్యంలో నెక్నాంపూర్‌స్కూల్ వద్ద, సినియర్ నాయకులు సంగం శ్రీకాంత్ ఆద్వర్యంలో పాత ఆంధ్రా బ్యాంక్ కూడలిలో, లాలమ్మ గార్డెన్ వద్ద బూద్దోలు బాబు ఆద్వర్యంలో కలిసి క ట్టుగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ మహిళా బిఆర్ఎస్ అధ్యక్షురాలు రూపారెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్‌రావు, రాజేంద్రప్రసాద్, ఏర్పుల శ్రీకాంత్, మల్యాద్రి నాయుడు, ఏర్పుల కిరణ్, రామసుబ్బారెడ్డి, షేక్ ఆరిప్, దిలిప్, విజయలక్ష్మి, కిర్తిలతా, సుమ నలిని, జై, బోడ్డు శ్రీధర్, అశోక్, ప్రవీణ్, రాజు, చారి, అస్పాక్ అలి, బెన్ని, కిర్తిలత, శ్రీధర్, చంద్రశేఖర్ , తిరుపతి యాలల కిరణ్, భానుచందర్, ప్రశాంత్, రేఖ, సుమ, బెన్ని, కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాలను నెరవేర్చుకోవాలి

### డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) : చేవెళ్ల బాలికల ఉన్నత పాఠశాలలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా బీజేపీ యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి సతీమణి డాక్టర్ మల్గారి వ్యూహ పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు విద్యతో పాటు ఆటపాటలు కూడా ముఖ్యమన్నారు. విద్యార్థులు కూర్చోవడానికి ఫ్లోర్ మాట్స్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. తరగతి గదులు బాగు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం చదువుతు, ఆటపోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పీఈటీ నాగసంధ్య, కల్చరల్ టీచర్ సునీత, ప్రవీణ, నాయకులు కిష్టమొల్ల త్రినేత్ర, కాసుల ఆనంద్‌గౌడ్, సందీప్ తదితరులు ఉన్నారు.

# లట్టాల శాన్వికి బంగారు పతకం






మణికొండ, మేజర్ న్యూస్(జనవరి 26 ) : అనంత్ బజాజ్ మోమోరియల్ తెలంగాణ స్టేట్ ఓపెన్ బ్యాడ్మింటన్ టౌర్నమెంట్ అండర్ 11 గర్ల్స్ డబుల్స్ విభాగంలో మ్యాచ్‌పాయింట్ అకాడమి క్రీడాకారిణులు లట్టాల శాన్వి మరియు ఎవిలిన్ ప్రియాంక జోడి అద్భుతమైన ఆటతో బంగారు పతకం గె లుచుకున్నారు. మ్యాచ్ చివరి వరకు ఇండియన్ బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపిచంద్ కూడా ఎంతో ఉత్సాహంగా చూశారు. అనంతరం ఎఐజి హస్పటల్ చైర్మన్ పద్మశ్రీ డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డి, పుల్లెల గోపిచంద్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ సింగల్స్ ప్లేయర్ హెచ్‌ఎస్ ప్రణయ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ క్రీడాకారులు మరియు కోచ్ శ్రీ జెబిఎస్ విధ్యధర్ మరియు కోచ్ బీమర శెట్టి రాధ కృష్ణకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా 76 వ గణతంత్ర వేడుకలు



షాబాద్ మేజర్ న్యూస్ ( 26 ) :షాబాద్ మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో,ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో, అంబేద్కర్ భవన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐ కాంతారెడ్డి, ఎంపీడీవో అపర్ణ, డిప్యూటీ తహశిల్దార్ మధు, ఎంఈఓ లక్ష్మణ్ వారి వారి కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అధికారులు మాట్లాడుతూ1950 జనవరి 26 న భారతదేశానికి రాసుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చింది అని తెలిపారు.



## మున్సిపల్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 26):జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మువ్వన్నెల జెండా రెపరెపలు

కొందుర్గు, మేజర్ న్యూస్( జనవరి 26 ) : మండల కేంద్రంతో పాటు గ్రామ గ్రామాన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో రమేష్‌కుమార్,ఎంపిడిఓ లక్ష్మీ అనురాద, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ జే కృష్ణయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అమృత జోషేఫ్, వ్యవసాయ కార్యలయం ఏఓ , సమైఖ్య భవనం వద్ద జయమాలిని, ముట్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు గాయత్రిదేవి, ముట్పూర్ డాక్టర్ బిఆర్ అంబెద్కర్ యువజన సంఘం నాయకులు దప్పు రమేష్, రాజు,రవి, యువజన సంఘాల నాయకులు, వివిధ గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో త్రివర్ణ పథకాన్ని అవిష్కరించారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ... భారత రాజ్యంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబెద్కర్ అని పేర్కోన్నారు. మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారు. అంబెద్కర్ చేసిన సేవలు సర్మించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతి నిధులు గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గోన్నారు. –

# విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యం

### –స్వంత డబ్బులతో బహుమతులు అందించిన శ్రీనివాస్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26): విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వివిధ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు మద్దెల శ్రీనివాస్ స్వంత డబ్బులతో బహుమతులు ప్రదానం చేశారు. చేవెళ్ల మార్కెట్‌కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములతో కలిసి బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ ధ్యేయం

● మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి



మోమినిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 26)ః అర్హులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ పథకాలను అందించడమే మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారము మోమినిపేట మండలంలోని బాల్రెడ్డి గూడ గ్రామంలో ప్రజా ప్రజా పాలనలో భాగంగా ఎంపికైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరైన పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోమినిపేట మండలంలోని బాల్రెడ్డి గూడా గ్రామంలో ఎంపికైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం ఈ గ్రామం ప్రజల యొక్క అదృష్టం అన్నారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు అన్ని పథకాలను అందించడం జరుగుతుందని ప్రజలు ఎలాంటి నిరాశకు గురి కావద్దని ఆయనభరోసా ఇచ్చారు.. వికారాబాద్ ఎమ్మెల్యే శాసనసభ అధిపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవతో బాల్రెడ్డి గూడగ్రామానికి 60 లక్షల నిధులతో సిసి రోడ్లు నిర్మాణం చేయడం పట్ల గ్రామస్తులు ఆయనకు రుణపడి ఉంటారన్నారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని లైవ్లో వినిపించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరోత్తం రెడ్డి మాట్లాడుతూ బాల్రెడ్డి కూడా గ్రామ ప్రజలకు స్పీకర్ ప్రత్యేక చొరవతో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు శాయశక్తుల కృషి చేస్తామన్నారు. గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ పథకాలను అందించడమే తమ లక్ష్యం అన్నారు.అందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి స్పీకర్ ప్రసాద్ కుమార్ కు రుణపడి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సదానందం తాసిల్దార్ మనోహర్ చక్రవర్తి ఎంపీడీవో విజయలక్ష్మి డిప్యూటీ తాసిల్దార్ సురేష్ఎంపీఓ యాదగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ వ్యవసాయ అధికారి భూపతి జయశంకర్ ఆర్ఐ గోవర్ధన్ ఏపీవో శంకర్ అనంతరెడ్డి ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ బాల్ రెడ్డి గ్రామస్తులులబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు:చైర్మన్ ప్రభాకర్ రెడ్డి

ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ



కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 26):వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి కీసర మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో 76వ ఘన తంత్ర వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి, సీఈఓ కృష్ణా రెడ్డి, డైరెక్టర్లు పోచిరెడ్డి, ధర్మ నాయక్, చిన్న అంజిరెడ్డి, మల్లారెడ్డి, అమరావతి, భూపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, సుశీల, కమలమ్మ, సీనియర్ అకౌంటెంట్ నరహరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి, "రైతుల అభివృద్ధికి ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు అందించడమే కాకుండా పాడి పరిశ్రమ అభివృద్ధికి కూడా ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. పాడి పరిశ్రమ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం మా లక్ష్యం. పశుసంవర్ధనకు మద్దతు ఇవ్వడానికి చక్కటి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. పశువుల ఆరోగ్యం, పాల ఉత్పత్తి పెంపు కోసం అవసరమైన వనరులు అందిస్తామని" పేర్కొన్నారు. వైస్ చైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి, సీఈఓ కృష్ణా రెడ్డి, ఇతర డైరెక్టర్లు మాట్లాడుతూ, "పాడి పరిశ్రమ ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందేలా సంఘం పనిచేస్తుంది. వ్యవసాయం, పాడి పరిశ్రమలతో గ్రామీణాభివృద్ధిని సాధించడా నికి సంఘం నిరంతరం కృషి చేస్తోంది" అని తెలిపారు.

# ఎంఆర్పీఎస్ రాంపల్లి దాయర గ్రామశాఖ నియామకం



కీసర,మేజర్ న్యూస్:మాదిగ హక్కుల సాధన పోరాటంలో భాగంగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గ్రామ గ్రామాన కమిటీలను ప్రతిష్ట పరుస్తున్నామని కీసర మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు బక్కని కుమార్ మాదిగ పేర్కొన్నారు. రాంపల్లి దాయర గ్రామ ఎంఆర్పీఎస్ ఇంచార్జి గంగి ఆంజనేయులు మాదిగ సౌజన్యంతో కీసర మండలం ఎంఆర్పీఎస్ అధ్యక్షులు బక్కని కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి కర్రె గణేష్ మాదిగల ఆధ్వర్యంలో రాంపల్లి దాయర నూతన గ్రామ శాఖను ఏర్పాటు చేశారు.

నూతన రాంపల్లి దాయర ఎంఆర్పీఎస్ గ్రామ శాఖ ఇంచార్జి : గంగి ఆంజనేయులు మాదిగ (కీసర మండల అధికార ప్రతినిధి)

అధ్యక్షుడు : గంగి ప్రభాకర్ మాదిగ

ప్రధాన కార్యదర్శి: ముక్క కుమార్ మాదిగ

ఉపాధ్యక్షులుగా: గంగి శ్రీకాంత్ మాదిగ, మరిగల వెంకటేష్ మాదిగ

కార్యదర్శి : ఉద్దమర్రి నరసింహ మాదిగ, గంగి గణేష్ మాదిగ

అధికార ప్రతినిధి: గంగి సుధాకర్ మాదిగ

కార్యవర్గ సభ్యులుగా: గంగి శివ మాదిగ, మునిగల ఇస్తారి మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు . ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ మండల ఇంచార్జి బుడిగే జగన్ మాదిగ , మండల ఉపాధ్యక్షులు కంచే మిది సంతోష్ మాదిగ, తుడుం శ్రీనివాస్ మాదిగ, కార్యవర్గ సభ్యులు కానుకుంట శ్యామ్ మాదిగ, కీసరమండల అంబేద్కర్ సంగం సంయుక్త కార్యదర్శి కట్ట శంకర్ మాదిగ, ముక్క కృష్ణ మాదిగ, గంగి భిక్షపతి మాదిగ, రాఘవులు మాదిగ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

బంట్వారం, మేజర్‌న్యూస్ (జనవరి 26)ః మండల కేంద్రంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయా లు, పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు కేజీబీవీ విద్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు కరస్పాండెంట్లు మాట్లాడుతూ మన రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ అంబేద్కర్ కలలు కన్నా సమానత్వ సమాజా నిర్మాణానికి అందరం కట్టుబడి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ పాఠ శాలల కరస్పాండెంట్లు ఉపాధ్యాయుల బృందం విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతులకు ప్రత్యేక ఆఫర్

## :హీరో మోటోకార్ప్ నుంచి రైతు పథకం

కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 26):తెలంగాణ రైతుల కోసం హీరో మోటోకార్ప్ ప్రత్యేకంగా రైతు పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పథకం కింద ప్రతి హీరో వాహనం కొనుగోలు పై రూ. 3000/- వరకు ప్రత్యేక ఆఫర్ అందుబాటులో ఉంది.ఈ అవకాశాన్ని వినియోగించుకోవడానికి కీసరలోని జేసీ ఆటోమోటివ్స్‌ను సంప్రదించవచ్చు.



వి.చంద్ర శేఖర్ రెడ్డి

జేసీ ఆటోమోటివ్స్, కీసర

సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9948215111, 9948215222

రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ పథకం పట్ల స్పందన లభిస్తోందని, మరింత మంది రైతులకు ఈ సేవలు చేరేలా పనిచేయడమే లక్ష్యమని షోరూమ్ డైరెక్టర్లు వి. చంద్ర శేఖర్ రెడ్డి, జావిద్ లు తెలిపారు.

# సత్యనారాయణ కాలనీలో గణతంత్ర వేడుకలు



కీసర, మేజర్ న్యూస్ (జనవరి, 26):నాగారం మున్సిపాలిటీ పరిధిలో సత్యనారాయణ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి హాజరయ్యారు.కార్యక్రమంలో గోధుమకుంట మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, పుండరీకం, నాగరాజు, సాయిలు, యువనేత రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దోమలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 26)ః దోమ గ్రామపంచాయతీ ముందు జెండా కార్యక్రమంలో పాల్గొన్నదోమ మాజీ జడ్పీటీసీ బోయిని లక్ష్మయ్య, మాజీఎంపీపీ రాజగోపాల్ చారి, సర్పంచ్ కె రాజిరెడ్డి గోపాల్ గౌడ్ రజక సంగం నాయకులు చాకలి వెంకటయ్య వార్డ్ సభ్యులు నిరోషా, వెంకటయ్య పంచాయతీ కార్యదర్శి చంద్ర శేఖర్ రమేష్, రామాచారి, మహిపాల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం నందు ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (జనవరి 26)ః జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం నందు 76 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పోలీసు శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ పి. వి.మురళీధర్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందని తెలిపారు.

## మహనీయులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 26) :రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్వామి వివేకానంద చూపిన మార్గంలోనే నేటి యువత నడవాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ 22వ వార్డు పరిధిలోని మాసబ్ చెరువు కట్ట సమీపంలో వివేకానంద చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్వామి వివేకానంద విగ్రహాలను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్వామి వివేకానంద విగ్రహాలను ఆవిష్కరించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి అభినందనీయమన్నారు. మహనీయులు చూపిన బాటలో నేటి యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రోడ్డు డేవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, స్థానిక కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈ సీ శేఖర్ గౌడ్, మల్ రెడ్డి యాదిరెడ్డి, యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, కొత్తకుర్మ శివకుమార్, గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కుంట గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ లు కరాడి శ్రీలత అనిల్ కుమార్, బొక్క రవీందర్ రెడ్డి, కంబాలపల్లి ధనరాజ్, నాయకులు సామ భీ%శీ%రెడ్డి, నారని శేఖర్ గౌడ్, వెంకట్ యాదవ్, వెంకట్ రావు, డాక్టర్ రాగ్యా నాయక్, రాజు నాయక్, హనుమంత్ గౌడ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్లో వ్యాప్తంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





శంషాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 26) : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శంషాబాద్ మున్సిపల్ మరియు మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. స్వతంత్ర సమరయోధులు పోరాటాలను ఆధారంగా చేసుకుని రాజ్యాంగ సూచనల మేరకు నేటి యువత ప్రభావితం కావాలని అందరూ కోరుకున్నారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - వాడ వాడల రెప రెపలాడిన మువ్వెన్నెల జెండా





జిల్లెడ్ చౌదరిగూడెం, జనవరి 26,(మేజర్ న్యూస్):మండలంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలలో జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో మండల రెవెన్యూ కార్యాలయం పై తహసీల్దార్ జి జగదీశ్వర్ జాతీయ జండాను ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై విజయ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. మండలం పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడివో ప్రవీణ్ కుమార్ మువ్వెన్నెల జెండాను ఆవిష్కరించారు. రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ లలో ఆయా పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఎగురవేశారు. వాడ వాడలలో స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు గణతంత్ర వేడుకల్లో పాల్గొని ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తెలవారు జామునుండి జాతీయ నాయకులను స్మరిస్తూ, ప్రభాత భేరిని ఆలపిస్తూ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరం కృషి చేయాలనీ నినాదాలు చేస్తూ విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలలో పాల్గొన్న స్థానిక నాయకులు మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను స్మరించడంతో పాటు భారత రాజ్యాంగ విలువల గురించి స్పష్టమైన అవగాహన కల్పించారు. ప్రధానంగా, గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ, ప్రజాస్వామ్యం, న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ వంటి విలువలను గౌరవించాలనే సందేశం అందించారు. ప్రజలందరి సహకారంతో రాజ్యాంగ సూత్రాలను పాటిస్తూ అభివృద్ధికి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. మండలంలోని గుర్రంపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు విట్టలయ్య ఆధ్వర్యంలో విద్యార్థుల కు వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు చేసిన కృషిని గ్రామస్థులు అభినందించారు.

## జాతీయ జెండా ఆవిష్కరించిన మంచర్ల మోహన్ రావ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 26) : భారతదేశ 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శంషాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ భూర్కుంట సతీష్ కుమార్, కౌన్సిలర్ భారతమ్మ, పార్టీ నాయకులు శంకర్ రెడ్డి, మంచర్ల శ్రీనివాస్, కోనమల్ల శ్రీనివాస్, రోల్లా రమేష్ గౌడ్, దీపా మల్లేష్, రాజు నాయక్, బాల్రాజ్ గౌడ్, వీర చారి, అమరేందర్ చారి, పరంధాములు, గుంటి చరణ్, కుమ్మరి రాజు, మహేష్ యాదవ్, శ్రీశైలం, రాము నాయక్, వెంకటేష్, కావాలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి, ఎదగాలి, పాఠశాల చదువే ప్రతిభను పెంచుతుంది : మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు



యాచారం, మేజర్ న్యూస్ (జనవరి 26) : పాఠశాల చదువే ప్రతిభాపాటవాలను నేర్పిస్తుందని, క్రమశిక్షణ కూడా పాఠశాలల్లోనే అలవాటు అవుతుందని యాచారం మండలం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, నంది వనపర్తి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో జెండా కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ... క్రమశిక్షణతో కష్టపడి చదివితే విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు గా మారుతుందని, పాఠశాలలోనే నేర్చుకుని ఉంటే భవిష్యత్తు మరింత సులభంగా అవుతుందని విద్యార్థులకు సూచించారు. పరాయి పాలన నుంచి బయటికి వచ్చి, మన దేశం కోసం, మన భవిష్యత్తు కోసం, మహానుభావులు రాసిన రాజ్యాంగం అమలు పరుచుకున్న రోజు గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా రాజ్యాంగ హక్కులను పాటించి ముందుకు నడవాలని అన్నారు. నంది వనపర్తి పాఠశాలలో ఎంతోమంది చదివి గొప్ప స్థాయిలో ఉన్నారని, తను కూడా నంది వనపర్తి పాఠశాలలో చదివిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూడేళ్ల వెంకటరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొలమోని రామకృష్ణ యాదవ్, నంది వనపర్తి మాజీ ఉపసర్పంచ్ భాష, జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అధ్యక్షులు మరాఠి వివేక్, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల అమలులో అలసత్వం, కాలయాపన చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : కొప్పు భాష



యాచారం, మేజర్ న్యూస్ (జనవరి 26): కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో కాలయాపన చేస్తుందని, అబద్ధాలను ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తుందని బిజెపి తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొప్పు భాష అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొప్పు భాష నివాసంలో చింతుల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొడ్డి అంజయ్య, దొడ్డి బాబయ్య బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి శాలువాతో వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా గొప్ప భాష మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నుంచి ఆరు గ్యారంటీలు అని, ఆపదలో ఆదుకుంటామని, గత ప్రభుత్వం కంటే మెరుగైన సేవలు అందిస్తామని చెప్పుకుంటూ కాలం వెలదీస్తుందని, వారు ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల్లోనే ఏ ఒక్క పథకం సరిగ్గా అమలు కావడం లేదని ఆరోపించారు. న్యాయపరమైన లబ్ధిదారులకు ఏ పథకం ఉపయోగపడతలేదని, పథకాల అమలులో ఇప్పటికే ప్రభుత్వం విఫలమైందని, అయినా రోజుకో పథకం పేరు చెబుతూ ప్రజల్లో ఆశ కలిగిస్తున్నారని, మోసపూరితమైన వాగ్దానాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మోసం చేస్తే ఊరుకునేది లేదని, ప్రజా సమస్యల కోసం బిజెపి ఎల్లప్పుడూ పోరాడుతుందని, ప్రజల వెంటే తాము ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు నాగన్ యాదయ్య, జిల్లా నాయకులు గొల్లపల్లి శ్రీధర్ గౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, ఉపాధ్యక్షులు నాగని కుమార్, చింతుల్ల గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు నాగని ప్రకాష్, రామ్ రెడ్డి, పాండు చారి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం....

**● జిల్లా కలెక్టర్ గౌతం ● ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి, 26):మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టర్ గౌతం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి విభాగం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, ప్రజల భాగస్వామ్యంతో సమగ్ర అభివృద్ధిని సాధించడమే లక్ష్యమని తెలిపారు.

**వ్యవసాయ రంగం:** 4,371 మంది రైతులకు రూ.29.56 కోట్ల రుణమాఫీ, రైతు భరోసా పథకం కింద ప్రతి రైతుకు ఏకరానికి రూ.12,000 పెట్టుబడి సహాయం అందించారు. 127 రైతు కుటుంబాలకు రైతు భీమా ద్వారా రూ.6.35 కోట్ల బీమా చెల్లింపులు చేశారు. 8,755 ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు కోసం రూ.147 లక్షలు కేటాయించారు.

**పశు సంవర్ధక మరియు మత్స్య పరిశ్రమ:** పశు సంవర్ధక శాఖ నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ కింద గొర్రెల బ్రీడింగ్ ప్రాజెక్టులను మంజూరు చేసి, మత్స్య పరిశ్రమలో 4815 హెక్టార్ల చెరువుల్లో 31 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు.

**పౌర సరఫరాలు:** ధాన్యం సేకరణ కింద 96,302 క్వింటాళ్ల ధాన్యాన్ని రూ.22.34 కోట్లకు కొనుగోలు



మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం.

చేశారు. రూ.500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల పథకం కింద 75,071 లబ్ధిదారులకు 2 లక్షల సిలిండర్లు పంపిణీ చేశారు.

**పంచాయతీరాజ్:** 686 పనులకు రూ.178 కోట్ల నిధులు ఖర్చు చేసి, ఘటకేసర్ వద్ద రూ.23 కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. గ్రామాల్లో పారిశుధ్యం, పల్లె ప్రకృతి వనాల అభివృద్ధి కొనసాగుతోంది.

**విద్యుత్ రంగం:** గృహజ్యోతి పథకం కింద 3.74 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించి, 1029 వ్యవసాయ పంపులకు కొత్త కనెక్షన్లు మంజూరు చేశారు.

**వైద్య రంగం:** ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 14,112 మంది రోగులకు రూ.38.51 కోట్ల విలువైన వైద్య సేవలు అందించగా, టిమ్స్ ఆసుపత్రి నిర్మాణం శరవేగంగా కొనసాగుతోంది. 113 బస్తీ దవాఖానాలు, 70 పల్లె దవాఖానాలు ప్రజలకు సేవలందిస్తున్నాయి.

**క్రీడలు:** జిల్లా క్రీడాకారులు 117 పతకాలు సాధించి (37 గోల్డ్, 42 సిల్వర్, 38 బ్రోన్జ్) జిల్లా గర్వకారణంగా నిలిచారు.

**మహిళా, శిశు సంక్షేమం:** 793 అంగన్వాడీ కేంద్రాల ద్వారా 27,682 పిల్లలు, 16,074 గర్భిణీ మహిళలకు సేవలు అందించారు. సఖి కేంద్రాల ద్వారా మహిళలకు రక్షణ, న్యాయ సహాయం అందించారు.

**విద్య:** జిల్లాలోని 88,791 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటుండగా, ఇంటర్మీడియట్ పరీక్షల ఉత్తీర్ణతలో రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించామని చెప్పారు.

**పర్యాటక అభివృద్ధి:** కీసరగిరి రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు:** విద్యార్థుల ప్రదర్శించిన నృత్యాలు, సంగీతం, నాటకాలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కలెక్టర్ గౌతం మాట్లాడుతూ, "ప్రజల సహకారంతో జిల్లా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి దిశగా పయనిస్తోంది. సంక్షేమ పథకాల అమలులో జిల్లా ప్రతిభ చూపింది" అని తెలిపారు. జిల్లా పౌరులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములయ్యారని ఆయన ప్రశంసించారు.

# 5 ఏళ్లల్లో చాలా నేర్చుకున్నా..

**● సాధ్యమైనంత వరకు మున్సిపల్ అభివృద్ధి చేయాలనే కృషి చేశా.. ● వివిధ రాజకీయ కారణాల వల్ల 2 ఏళ్లు వృధా అయ్యింది. ● అందుకే ఆశించినంత అభివృద్ధి జరగలేదు.. ● 5 ఏళ్లల్లో మొత్తం 119 కోట్లతో పనులు జరిగాయి. ● తమకు సహకరించిన కౌన్సిలర్లకు, నాయకులు, మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు ● వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్**

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జనవరి 26)ః 5 ఏళ్ల పదవి కాలంలో రాజకీయం అంటే ఎంటో చాలా నేర్చుకున్నారని వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ పేర్కొన్నారు. తమ పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా ఆదివారం వికారాబాద్ మున్సిపల్‌లోని సమావేశ మందిరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... గత బిఆర్ఎస్ నాలుగేళ్ల సమయంలో కొందరి స్వార్థంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు.

తను బాధ్యతలు తీసుకున్న నెల రోజుల వ్యవధిలోనే కరోనా మహమ్మారి ప్రపంచాన్ని భయపెట్టింది. అలాంటి సమయంలో అందరూ ఇంటికే పరిమితం అయ్యారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ పాలనలో కొందరు నాయకులు తమ స్వార్థం కోసం రాజకీయాలు చేసి అనేక ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు. గతంలో ఆశించినంత ఫండ్ రాకపోవడంతో అభివృద్ధి జరగలేదని అన్నారు. 5 ఏళ్లల్లో మొత్తం 199 కోట్ల అభివృద్ధి పనులు చేయించడం జరిగిందన్నారు. అందులో 80 కోట్ల స్పీకర్ గడ్డం



మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

ప్రసాద్ కుమార్ సహకారంతో మంజూరు అయ్యాయని గుర్తు చేశారు. ఇందుకు స్పీకర్‌కు దన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గత ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రసాద్ కుమార్ ఇచ్చిన మాట ప్రకారం తన మాట నిలబెట్టుకొని ఏడాది కాలంలోనే వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధి కోసం రూ.80 కోట్ల నిధులు మంజూరు చేయించార న్నారు. వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి నాకు పూర్తి సహకారం అందించిన మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**● మార్వాడి యువమంచ్ ఆధ్వర్యంలోప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు పేట్లు, బాటిళ్ల పంపిణీ**

యాలాల మేజర్ న్యూస్ (జనవరి 26)ః 76వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని యాలాల్ మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు,విద్యార్థులు ఆట పాటలతో అలరించారు ఈ సందర్భంగా మార్వాడి యువమంచు ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు ఆటవస్తులను, ప్లేట్స్,వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ,ఈ సందర్భంగా ఆల్ ఇండియా మార్వాడి యువ మంచు సభ్యులు తాండూరు వారు మాట్లాడుతూ...విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత చదువులు చదువుకునేలా తల్లిదండ్రులు కృషి చేయాలని అన్నారు .మా సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమలు చేయడం జరుగుతుంది అని అన్నారు. విద్య,వైద్య పేదప్రజలకు అదే విదంగా తమవంతు సహాయం చేస్తున్నాం అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్,బాలకృష్ణ సిపిఎం అధ్యక్షులు యు.బుగ్గప్ప,



యువనాయకులు మలిగేరి నర్సిములు,మాజీ పాఠశాల చైర్మన్ సాయిలు, అంగన్వాడీ టీచర్స్ అమరవేణి,భాగ్య లక్ష్మి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల

# మంజూర్ పత్రాలు పంపిణీ



**లబ్ధిదారులకు మంజూర్ పత్రాలు అందిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

బొంరాస్‌పేట్, జనవరి 26 (మేజర్‌న్యూస్): బొంరాస్‌పేట్ మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన మంజూర్ పత్రాలను అధికారులు అందించారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలు రైతు భరోసా 305, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 22, కొత్త రేషన్ కార్డులు 46, ఇందిరమ్మ ఇళ్లు 11 మంది లబ్ధిదారులకు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వం పథకాలు మంజూర్ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, మండల ప్రత్యేకాధికారి రాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# నూతన సంక్షేమ పథకాలకు శ్రీకారం :ఎమ్మెల్యే



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 26)ః మండలం పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించి, లబ్దిదారులకు గుర్తింపు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తిమ్మాయిపల్లి గ్రామంలో రేషన్ కార్డు 24, ఇందిరమ్మ ఇళ్లు 172,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 41,రైతు భరోసా 565మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యేతో కలసి తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ గుర్తింపు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం ఎమ్మార్వో అంజయ్య,ఎంపీడీవో పుష్పలీల,ఎంపీవో యాదయ్య,ఆర్ఐ శివచరణ్, ఏపీవో జనార్ధన్,టిపిసిసి ప్రచార కార్యదర్శి కర్ణం పురుషోత్తం రావు,తాండూర్ మార్కెట్ చేర్మెన్ బాల్ రెడ్డి,యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు అగ్గనూర్ శ్రీధర్,మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్,కాంగ్రెస్ బి బ్లాక్ చేన్నారం అనిల్ కుమార్,మాజీ అధ్యక్షులు భీమయ్య,హన్మంత్ ముదిరాజ్ అధికారులుప్రజాప్రతినిధులు, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పెన్నులు పంపిణీ



కొడంగల్, జనవరి 26 (మేజర్ న్యూస్ ):

కురుమ సంఘం జిల్లా కార్యదర్శి కురుమ నాగప్ప విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేశారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని నర్సాపూర్ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు ఆయన అందించిన పెన్నులను ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గొప్ప ఆలోచనలతో ముందుకు నడవాలి : మరాఠి వివేక్



యాచారం, మేజర్ న్యూస్ (జనవరి 26): గొప్ప ఆలోచనలతో, ఉన్నతమైన గోల్ నిర్దేశించుకుని విద్యార్థులు ఎదగాలని జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అధ్యక్షుడు మరాటి వివేక్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆదివారం ఉదయం జై భీమ్ యూత్ ఆవరణంలో జెండా వందనం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నంది వనపర్తి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో జెండా కార్యక్రమానికి హాజరయ్యారు. స్కూల్ ఆవరణంలో పాఠశాల సిబ్బంది ఏర్పాటుచేసిన సభలో వివేక్ మాట్లాడుతూ... విద్యార్థులకు గ్రామ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలోనే అతి గొప్పదైన రాజ్యాంగం భారత రాజ్యాంగం అని, భారత ప్రభుత్వం తన రాజ్యాంగాన్ని అమలుపరచుకున్న రోజునే గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఎంతో గొప్ప ఆలోచనలతో రాజ్యాంగాన్ని పొందుపరిచారని, రాజ్యాంగ హక్కులను కాపాడుకుంటూ, ఆచరిస్తూ విద్యార్థులు గొప్ప ఆలోచనతో ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడానికి వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యాచారం మండలం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, నంది వనపర్తి గ్రామస్తుడు రిటైర్డ్ టీచర్ యాదయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు రాజ్యాంగ హక్కులు బాధ్యతగా ఆచరించాలి : బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి

యాచారం,మేజర్ న్యూస్ (జనవరి 26 ): 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నంది వనపర్తిలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా నంది వనపర్తి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో నిర్వహించిన జెండా పండుగకు బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. గ్రామంలోని అన్ని జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని, ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది నిర్వహించిన సభలో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే, చరవానికి దూరంగా ఉండి, పుస్తకాల వైపు విద్యార్థులు తమ దృష్టిని సారించాలని, పోటీ ప్రపంచంలో ఎదగాలంటే చదువే మార్గమని తెలిపారు. రాజ్యాంగ హక్కులను చదవడమే కాకుండా, వాటిని అమలుపరిచే విధంగా బాధ్యతగా విద్యార్థులు ఆచరించాలని అన్నారు. విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలకు అవసరమైన పరికరాలను అందిచడంలో తమ ట్రస్ట్ సహాయ సహకారాలు ఉంటాయని, విద్యార్థుల భవిష్యత్తు గ్రామ అభివృద్ధిలో ఎంతో పాలుపంచుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం మండలం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,



పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నెర్ర భాష, జై భీమ్ ఎడ్యుకేటెడ్ యూత్ అధ్యక్షుడు మరాఠి వివేక్, మాజీ వార్డు సభ్యులు కొండూరి రామనాథం, నాగరాజు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లవెల్లి సిపిఎం నాయకులు శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు - ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్



యాచారం, మేజర్ న్యూస్ (జనవరి 26 ): సిపిఎం మండల పార్టీలో తన వంతు కృషిగా చురుగ్గా పార్టీలో పని చేసే నల్లవెల్లి గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు కందుకూరి శ్రీనివాస్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని, పార్టీకి తీరని లోటని సిపిఎం మండల పార్టీ కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య, ఎస్ చందు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలోని పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసేవాడని, గ్రామంలో ఏ సమస్య వచ్చినా మండల పార్టీకి తెలియజేసి సమస్య పరిష్కారం కోసం కృషి చేసేవాడని, ఆయన అనారోగ్యంతో మరణించడం నల్లవెల్లి గ్రామ నిరుపేదలకు, వారి కుటుంబానికి తీరని లోటని, కుటుంబ సభ్యులకు పార్టీ సభ్యులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆశయ సాధనలో నిరంతరం శ్రమిస్తామని, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని, ఎర్రజెండా కండువాలను శ్రీనివాస్ మృతదేహం పై కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఉడుతల జంగయ్య, శాఖ కార్యదర్శి ఎంఏ ఐలయ్య, సీనియర్ నాయకులు కే సత్తయ్య, బి శ్రీశైలం, ఏం చంద్రయ్య, పుల్లయ్య, వెంకటేష్, అబ్బాస్, కిరణ్, వెంకటయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటా - మూడేడ్ల వెంకట్ రెడ్డి



యాచారం, మేజర్ న్యూస్ (జనవరి 26): 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నంది వనపర్తి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ జెండా పండుగలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూడేడ్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండా వందనం లో పాల్గొన్న వెంకటరెడ్డి, పాఠశాల సిబ్బంది ఏర్పాటు చేసిన సభలో విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల చదువు కోసం పాఠశాలకు కావాల్సిన పరికరాల విషయంలో, పాఠశాల అభివృద్ధిలో తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. విద్యార్థులు బాగా చదివి గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నంది వనపర్తి మాజీ ఉపసర్పంచ్ భాష, జై భీమ్ యూత్ అధ్యక్షులు మరాఠి వివేక్, మాజీ వార్డు సభ్యులు రామనాథం, నాగరాజు, గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, పాఠశాల సిబ్బంది, యువతి, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు.



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 26) :గణతంత్ర దినోత్సవ%శీ% సందర్భంగా ఆదివారం తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కె. అమరేందర్ రెడ్డి , కౌన్సిలర్లు కొశికె ఐలయ్య, శ్రీలత గౌతమ్ రెడ్డి, కవిత శేఖర్ గౌడ్, బొక్క రవీందర్ రెడ్డి, అనురాధ దర్శన్, డిఈ బిక్షపతి, ఏఈ చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తూంపల్లిలో లబ్ధిదారులకు అందజేసిన సంక్షేమ పథకాలు





జిల్లెడ్ చౌదరిగూడెం, జనవరి 26,(మేజర్ న్యూస్):గణతంత్ర దినోత్సవం నాడు తూం పల్లి గ్రామంలోనిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. మండలంలో తూంపల్లి గ్రామం ఎంపిక కావడంతో గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులకు సంబంధించి నాలుగు సంక్షేమ పథకాలు మంజూరు అయినట్లు ఎంపిడివో ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆయా పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను గ్రామసభలో అందజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జగదీశ్వర్ ,మండల వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి హనుమంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఈసీ లక్ష్మారెడ్డి, టిఏ దేవోజి, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు, మాజీ ఎంపిటిసి పిట్ట రజిత, ఎదిర మాజీ సర్పంచ్ రాపోల్ బాలరాజ్, పద్మారం నర్సింలు, మండల బిజెపి నాయకులు కురుమయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక బహుజన ప్రజలను ఉత్తేజ పరుస్తుంది

**- మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి**



యాచారం, మేజర్ న్యూస్ (జనవరి 26): సూర్య దినపత్రిక బహుజనుల పత్రిక అని, బడుగు బలహీన వర్గాల వార్తలు వెలుగులోకి తెస్తుందని, బలహీనుల పక్షాన నిలిచి ప్రపంచానికి వారి గోడును తెలియజేస్తుందని యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూడెడ్ల వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం నందివనపర్తి లో సూర్య దినపత్రిక క్యాలెండర్ రాచర్ల వెంకటేశ్వర్లు, మూడేడ్ల వెంకట్ రెడ్డికి అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సూర్య క్యాలెండర్ అన్ని క్యాలెండర్లో కెల్లా స్పష్టంగా ఫోటోలు పెద్దవిగా వస్తాయని, చూడడానికి చాలా ఆకర్షణీయంగా ఉంటుందని, దినపత్రిక పేద ప్రజల కోసం, బడుగు బలహీనుల కోసం తమ కలాన్ని ఉపయోగిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ యాదవ్, నంది వనపర్తి మాజీ సర్పంచ్ భాష, కాంగ్రెస్ యూత్ నాయకులు తెలుగమల్ల ప్రశాంత్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 76వ గణతంత్ర వేడుకల్లో మాజీ మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 26): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. అనంతరం పలు కాలనీలలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సరస్వతి కార్పోరేటర్లు కోఆప్షన్ సభ్యులు కాలనీవాసులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 26)ః మండలం ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లోనూ మువ్వన్నెల జెండా రెపరెపలా డింది సాంస్కృతిక ప్రదర్శనలతో అదరగొట్టిన యాలాల, అగ్గనూర్ విద్యార్థులు జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు సాంస్కృతిక ప్రదరనలతో ఆకట్టుకున్నారు. యాలాల తహసీల్దారు కార్యాలయంలో జాతీయ జెండాను తహసీల్దారు అంజియ్య,పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ గిరి, ఎంపీడీవో కార్యాలయం పుష్పలీల,ఎంఈఓ సుధాకర్ రెడ్డి,సాంఘిక సంక్షేమ కార్యాలయంలో వీరనందం, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కాంగ్రెస్, బీజేపీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు జెండాఎగురవేశారు. ఈకార్యక్రమంలో యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా,రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

బొంరాస్‌పేట్, జనవరి 26 (మేజర్‌న్యూస్): సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ నియోజ కవర్గంలో పర్యటన నేపథ్యంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. కోస్గి మండలంలోని చంద్రవంచ గ్రామంలో ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవం సందర్భంగా బొంరాస్‌పేట్ మండలంలోని బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పోలీసులతో అక్రమ అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు. ప్రజాపాలన అంటే అక్రమ అరెస్టులా అని ప్రశ్నించారు. అరెస్టయిన వారిలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు రవిగౌడ్, మాజీ ఎంపీటీసీ తిరుపతయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యుడు జలీల్ తదితరులు ఉన్నారు.

## ఎన్ఎఫ్‌సినగర్ సీనియర్ సిటిజన్స్‌కు అండగా ఉంటా: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 26): ఎన్ఎఫ్‌సినగర్‌లోని సీనియర్ సిటిజన్లకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సినగర్ సీ-2 పార్కులో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎఫ్‌సిన గర్‌కు చెందిన కౌన్సిలర్‌లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి మహిపాల్‌గౌడ్, బొక్క సంగీత ప్రభాకర్‌రెడ్డిలను పదవి విరమణ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ వార్డు సభ్యురాలిగా, కౌన్సిలర్‌గా ప్రజల సమస్యల పరిష్కారామే లక్ష్యంగా ప్రభుత్వంపై పోరాడి అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. పదవి కాలం ముగిసిన తర్వాత కూడ తాను ప్రజా సేవే లక్ష్యంగా పని చేస్తానన్నారు. తన వార్డు పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్య, తాగునీరు, విద్యుత్ స్తంభాలు, సీసీ రోడ్ల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. సీ-2 పార్కులో సీనియర్ సిటిజన్లు నిర్మించ తలపెట్టిన కార్యాలయ భవనానికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు నిరంతరం అండగా ఉంటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు సోమయ్య, కార్యదర్శి సుందర్‌రావు, ఎన్ఎఫ్‌సినగర్ అసోసియేషన్ అధ్యక్షులు రూప్‌చంద్, కార్యదర్శి లక్ష్మణ్‌నాయక్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్‌నారాయణ, సన్‌రైజ్ ఛారిటబుల్ ట్రస్టు కార్యదర్శి మోపర్తి శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి రమేష్, ఎఫ్ఎస్‌సిఎస్ మాజీ డైరక్టర్ బొక్క ప్రభాకర్‌రెడ్డి, నాయకులు లింగస్వామి, యాదగిరి, విమల, ప్రేమలత, శశికళ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు : జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి

వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 26)ః 76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం పైన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు మరియు సిబ్బందికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల వెనక ఎంతో మంది పోరాటయోదుల త్యాగం దాగి ఉన్నదని గుర్తు చేసారు. మన వంతు భాద్యతగా దేశసేవ కొరకు పాటుపడాలని, పోలీసు అధికారులు సిబ్బంది తమ విధులను భాద్యతాయుతంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ టివి.హను



జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి

మంత్ రావు, ఏఓ జోతిర్మని, వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్, డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య, ఏఆర్ డిఎస్‌పి వీరేష్, ఏఆర్ డిఎస్‌పి వీరేశ్, డిఎస్‌బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు, ఆర్ఐ అంజాత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అర్హులైన ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ద్యేయం - ప్రజా వ్యవహార ముఖ్య సలహాదారు కె. కేశవరావు



సమావేశంలో మాట్లాడుతున్న కేశవరావు.



లబ్దిదారులకు ప్రొసిడింగ్ పత్రాలు అందజేస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 26) : ప్రజా పాలనలో దశల వారిగా ప్రజలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ద్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ప్రజా వ్యవహార ముఖ్య సలహాదారు కె.కేశవరావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఘనపూర్‌లో 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ప్రతిష్టాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించి, 4 ఫ్లాగ్ షిప్ స్కీమ్స్ లో రైతు భరోసా 117 మందికి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 17 మందికి, ఇందిరమ్మ ఇళ్ళు 117 మందికి, రేషన్ కార్డులు 176 మందికి మొత్తం 427 మంది లబ్దిదారులకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజా పాలన ప్రత్యేక అధికారి శశాంక్, జిల్లా కలెక్టర్ గౌతం పొట్రూ, మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్‌లతో కలసి ప్రొసిడింగ్ ప్రతాలను అందించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రజల భాగస్వామ్యంతో పాలన సాగించడమే ప్రజా పాలన ముఖ్య ఉద్దేషమని గుర్తు చేశారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలు ఎప్పుడైన అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చునని అన్నారు. ప్రజా స్వామ్యానికి, ప్రజా పాలనకు తేడా ఉందని, ప్రజా స్వామ్యంలో ప్రభుత్వంలో ఉండి ప్రజల కోసం పనిచేస్తామని, ప్రజా పాలనలో ప్రజల అవసరతను గుర్తించి వాటిని నింతరాయంగా అందించడమే ప్రభుత్వ ద్యేయమని తెలిపారు. అర్హులను గుర్తించాల్సింది ప్రజలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, జిల్లా పౌర సరఫరాల శాక అధికారి సుగుణా బాయి, డిఆర్‌డిఓ సాంబశివరావు, జిల్లా పరిశ్రమ శాఖ అధికారి ప్రశాంత్, హౌజింగ్ ఈఈ రమణ మూర్తి, ఘట్‌కేసర్ తహిశిల్దార్ రజిని, ఎంపిడిఓ గీత, వ్యవసాయ అధికారి బాషిత్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





బచ్పన్ ప్లే స్కూల్‌లో జాతీయ జెండా జెండాను ఎగుర వేస్తున్న పాఠశాల ప్రిన్సిపల్ సుధీర్

మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 26) :

## కొడంగల్ తహసీల్దార్‌కు ఉత్తమ సేవా పురస్కారం



జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్

కొడంగల్, జనవరి 26 (మేజర్‌న్యూస్): ఉద్యోగ బాధ్యతలలో ఉత్తమ సేవలకు గాను కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ ప్రతీక్‌జైన్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశాంస పత్రం అందుకున్నారు. తహసీల్దార్ ప్రశాంస పత్రం అందుకోవడం పట్ల కార్యాలయ సిబ్బందితో పాటు మండలంలోని ప్రజాప్రతినిధులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూరు, మేజర్‌న్యూస్ (జనవరి 26): పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారు. ముందుగా గ్రామంలో సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే ధృవపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధితో ఉందని, ఒక్కొక్కట్టిగా ప్రతి హామీని అమలు పరుస్తూ జనరంజకమైన పాలన కొనసాగిస్తామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంతో పాటు పేదల ఆరోగ్యం కోసం ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షల వరకు పెంచిందన్నారు. సంక్షేమ పథకాల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. పేద ప్రజల కష్టాలు తెలిసిన సీఎం రేవంత్ రెడ్డి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీని ప్రారంబించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రతి పేదవాడు నిశ్చింతగా జీవనం సాగించవచ్చని, పేదలకు కష్టాలను దరిచేరనీయకుండా చూసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, ఎంపిడివోఅరుందతి, ఏవో గోపాల్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘు, ఎల్లారం శేఖర్ రెడ్డి, రాందాస్ నాయక్, అంబటి ప్రభాకర్, రాజు, దయానంద్ గుప్తా, వన్నాడ శివశంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నర్సింహ్మ, ఎస్సి సెల్ అధ్యక్షులు కర్రోళ్ళ సురేందర్, శ్రీనివాస్, సిద్దు గౌడ్, పద్మారావు, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని, ఎమ్మెల్యేను విమర్శిస్తే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరు

## – కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 26): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను జీర్ణించుకోలేక బిజెపి నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని మాడ్గుల మండల కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి హెచ్చరించారు. జడ్‌పిటిసిగా రాజకీయ జీవితాన్ని ఆరంభించి అంచెలంచెలుగా ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన రేవంత్‌రెడ్డిని పనికిమాలిన పనులు చేస్తున్నాడని, రెండు పర్యాయాలు శాసనమండలి సభ్యులుగా, ప్రస్తుతం కల్వకుర్తి ఎమ్మెల్యేగా సేవలందిస్తూ అభివృద్ధికి బీజం వేసిన కసిరెడ్డి నారాయణరెడ్డిని పనికిమాలిన ఎమ్మెల్యే అని కల్వకుర్తి ప్రాంతం నుండి ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రజలచేత తిరస్కరించబడిన బిజెపి నాయకుడు విమర్శించడం హాస్యాస్పదమని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు మాడ్గుల కేంద్రంలో ఆదివారం విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాడ్గుల మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, ఎల్‌హెచ్‌పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నేత నేనావత్ బాలునాయక్, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, కాంగ్రెస్ నాయకులు మసున విష్ణునేతలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పట్ల బిజెపి నాయకుడు చేసిన వ్యాఖ్యలను త తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆదిభట్ల ఓఆర్‌ఆర్ నుండి త్రిబుల్ ఆర్ రోడ్ కు అనుసంధానంగా నిర్మించ తలపెట్టిన 330 ఫీట్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్డు, ఇండస్ట్రియల్ కారిడార్, ఫోర్త్ సిటీ ఏర్పాటు చేస్తుంటే ఓర్వలేక కండ్లు మండి దుష్ప్రచారానికి పూనుకుంటున్నాడని విమర్శించారు. నియోజకవర్గ ప్రజలు ఇప్పటికే ఆయనను ఎమ్మెల్యేగా ఆరుసార్లు తిరస్కరించినా మార్పు రాలేదని, కల్వకుర్తి అభివృద్ధిని అడ్డుకుంటే ఏడవ సారి సైతం తిరస్కరణకు గురికాక తప్పదని కొండల్‌రెడ్డి హితవుపలికారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పనికిమాలిన ఎమ్మెల్యే కాదని చదువుకున్న విద్యావేత్త అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి రూ.556 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి పనులు చేపడుతుంటే బిజెపి నాయకులు తట్టుకోలేకపోతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి దావోస్ పర్యటన తర్వాత దేశమే ఆశ్చర్యపోయే విధంగా తెలంగాణలకు రూ.కోటి 76 లక్షల పెట్టుబడులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బిజెపి నాయకుడి వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని కొండల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదలు సుభిక్షం : మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 26): ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు కష్టాలు లేకుండా సంతోషకరమైన జీవనం సాగిస్తారని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మహ్మద్ అలీఖాన్ బాబర్ అన్నారు. ఆదివారం కేశంపేట మండల పరిధిలోని పోమాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వం ప్రకటించిన నాలుగు సంక్షేమ పథకాలను ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోమాల్ పల్లి గ్రామంలో ప్రభుత్వం రైతు భరోసా పథకం ద్వారా రైతులకు రూ. 2 కోట్ల 15 లక్షలు, 80 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, 92 మందికి నూతన రేషన్ కార్డులు, ఐదు మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ధృవపత్రాలను అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం రూ.21 వేల కోట్లతో రైతు ఋణమాఫీ చేసిందన్నారు. అంతేకాకుండా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాజారత్నం, తహశీల్దార్ ఆజం అలీ, ఎంపిడివో,




ఎంపివో, వ్యవసాయ అధికారి శిరీష, పంచాయితీ కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేశం, నాయకులు జగదీశ్వర్, శ్రీధర్ రెడ్డి, కృష్ణయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవిష్కరణకు నోచుకోని జాతీయ జెండా



తాళం వేసి ఉన్న వ్యవసాయ శాఖ కార్యాలయం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 26) : ఆ కార్యాలయం రిపబ్లిక్ డే వేడుకలకు దూరంగా ఉంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా రిపబ్లిక్ డే రోజులు కార్యాలయం తాళం తెరుచుకోలేదు. కేశంపేట మండల కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ కార్యాలయం ఆదివారం తెరచుకోలేదు. దీంతో గణతంత్ర్య దినోత్సవం నాడు కార్యాలయం ఎదుట జాతీయ జెండాను ఎవరూ అవగతం చేయలేదు. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారిని సంప్రదించగా మండల వ్యవసాయ శాఖ కార్యాలయం అద్దెభవనంలో ఉండటంతో అక్కడ జెండా ఎగరవేయలేదని, తాను ప్రత్యేకాధికారిగా ఉన్న గ్రామంలో జెండా అవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నానని తెలపడం విడ్డూరం. ఇదిలా ఉండగా కేశంపేట మండల వ్యవసాయ శాఖ కార్యాలయం హౌసింగ్ డిపార్టుమెంటు ద్వారా మంజూరయ్యిందేనని, అద్దె భవనంలో ఉన్నా, ప్రభుత్వ భవనంలో ఉన్నా కార్యాలయం ముందు జాతీయ జెండా ఎగరవేయాలల్సిందేనని వ్యవసాయ శాఖ ఏడి , మండల ప్రత్యేకాధికారి రాజారత్నం తెలిపారు.

# దేశభక్తిని పెంపొందించేదే గణతంత్రం







బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 26): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని పార్టీలకతీతంగా వివిధ కాలనీలో పలు కమ్యూనిటీ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు.

★బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి మాజీ కార్పొరేటర్లు ఆయా కాలనీలలో జెండా ఆవిష్కరణలో పాల్గొని పలువురికి దేశభక్తిని పెంపొందించేదే గణతంత్ర దినోత్సవం రిపబ్లిక్ డే అని పేర్కొన్నారు.

★మాజీ కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి భారతదేశం బ్రిటిష్ ఆధిపత్యం నుండి సౌర్వబౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా మారడన్నీ సూచిస్తుంది. ఇదే దేశం యొక్క మార్గదర్శ సూత్రాలుగా న్యాయం స్వేచ్ఛ, సమానత్వం తో గణతంత్ర దినోత్సవం జరుపుకుంటాం. సహకార బ్యాంక్ చైర్మన్ మర్రి నరసింహారెడ్డి దేశం గొప్పతనం బాల్యం నుంచి బోధన తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ★28వ డివిజన్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ నాటినుంచే భారత్ స్వతంత్ర గణతంత్ర దినోత్సవ ఆవిర్భవించిందినీ ప్రతి ఏటా ఘనంగా జరుపుకుంటారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి : ఆర్డివో ఎన్ఆర్ సరిత



ఫరూఖ్‌నగర్. మేజర్‌న్యూస్ (జనవరి 26): ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని షాద్‌నగర్ ఆర్డివో ఎన్ఆర్ సరిత పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని హాజిపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో బాగంగా ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాలను ఆమె ప్రారంబించారు. ఇందులో బాగంగా ఎంపికైన లబ్దిదారులకు ఆమె స్థానిక నాయకులతో కలసి ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షే మం ధ్యేయంగా పనిచేస్తుందని, సంక్షేమ పథకాల అందజేత అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. గ్రామంలో ఇంకా నిజమైన లబ్దిదారులు ఎవరైనా ఉంటే అధికారుల దృష్టికి తేవాలని, విడతల వారిగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందుతాయన్నారు. హాజిపల్లి గ్రామంలో మొత్తం 78 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, 145 మంది లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులు, 175 మంది లబ్దిదారులకు రైతు భరోసా, ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరయ్యిందని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా అదికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పార్దసారథి, ఎంపిడివో బన్సిలాల్, పంచాయితీ కార్యదర్శి హనుమంత్ రెడ్డి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ సింగారం సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామప్ప, ఉపాధ్యక్షుడు నవీన్, ఎర్ర శంకర్, ప్రదాన కార్యదర్శి సురేందర్ గౌడ్, బిసిసెల్ అధ్యక్షులు ఉపేందర్, నాయకులు అఖిల, మౌనిక,సరిత, విష్ణు, జి విష్ణు, సదుల బాబు, నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 26) : మండల పరిదిలోని రాంపూర్ గ్రామానికి చెందిన చలచీమల పోశయ్య లక్ష్మమ్మ దంపతుల చిన్న కుమారుడు చలిచీమల గణేష్ తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో అసిస్టెంట్ సివిల్ ఇంజనీరుగా నీటిపారుదల శాఖలో ఉద్యోగం సంపాదించాడు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల హర్శ్యం వ్యక్తం చేస్తు గ్రామ నాయకులు, యువకులు గణేష్‌ను శాలువాఓ ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సందర్బంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ క్రమశిక్షణగా చదువుకుంటే అన్ని అవకాశాలు వస్తాయని, ఇలాంటి యువకులు గ్రామానికి ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కాకి కృష్ణ, శ్రీనివాస్ చారి, మహేష్ , యువకులు పాల్గొన్నారు.







## తలకొండపల్లిలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 26) : మండల కేంద్రంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగార్జున, ఎంఆర్సి భవనల్లో ఎంఈఓ చాంప్లా నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీకాంత్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై శ్రీకాంత్, సింగల్ విండో కార్యాలయంలో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రేణుక చక్రవర్తి, మహిళా సమఖ్య భవనంలో ఏపిఎం శ్రీదేవి, కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో రేణుక, జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, పద్మ నర్సింహ్మా ముదిరాజ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవికుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకురి ప్రభాకర్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ లలితా జ్యోతయ, స్థానిక మాజీ ఎంపిటీసీ హేమరాజు, సర్పంచ్‌ల సంఘం మండల అద్యాక్షులు గోపాల్ నాయక్, కటికల శేఖర్‌యాదవ్, మోహన్ రెడ్డి, కోటీశ్వర్, కృష్ణ, రవి, రఘు, రాజు, అంజయ్య, ఈశ్వర్,.మల్లేష్, పాండు, రాజురెడ్డి, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## అంబర్ పేట్ ఎస్టీపీని పరిశీలించిన ఎండీ ఈడీ

### మార్చి 1 లోపు పూర్తి చెయ్యాలని ఆదేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : అంబర్ పేట్ ఎస్టీపీ నిర్మాణ పనుల్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి.. మార్చి 1 లోపు పూర్తి చెయ్యాలని ఎండీ అశోక్ రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఈడీ మాయంక్ మిట్టల్ తో కలిసి ఎస్టీపీని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎండీ అశోక్ రెడ్డి ఎస్టీపీ నిర్మాణ స్థితిగతుల్ని పరిశీలించారు. వివరాలను అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. సివిల్ పనులు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఎలక్ట్రో మెకానికల్ పనులు జరుగుతున్నాయని వివరించారు. రెండు బేసిన్ల డ్రై రన్ కూడా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఎస్టీపీకి విద్యుత్ సరఫరాకు సంబంధించిన ఎలక్ట్రిక్ స్తంభాలను నిర్మాణం 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అంతర్గత రహదారులు, పెయింటింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎస్టీపీ ప్రాంగణంలో సుందరీకరణ, గార్డెనింగ్ పనులు వెంటనే చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్టీపి డివిజన్ 1 జీఎం, అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దర్గా నిర్మాణానికి ఉప్పల ఆర్థిక సాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 26) : మండల పరిదిలోని వెంకట్రావుపేట గ్రామంలో దర్గాని పూనర్ నిర్మాణం చేయడం జరుగుతుంది. గ్రామంలో నిర్మిస్తున్న దర్గాను ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ ఉప్పల వెంకటేష్ ఆదివారం సందర్శించి దర్గా నిర్మాణానికి తన వంతు సహాయంగా 50 సిమెంటు బస్తాలు, రెండు ట్రాక్టర్ల ఇసుకను అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కెంచ హైమావతి రమేష్ , ఈశ్వర్ నాయక్, లలిత జ్యోతయ్య, కోఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, మాజీ వార్డ్ సభ్యులు పాండురంగయ్య, ఎండి జాంగిర్, శేఖర్‌యాదవ్, బిమ్లాల్, వరికుప్పల ఈదన్న, చెన్నయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మగుడి నిర్మాణానికి డోకూరి ప్రభాకర్‌రెడ్డి సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 26) : మండల పరిదిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో చెన్నకేశ్వర స్వామి సంఘం సభ్యుల ఆద్వర్యంలో పోచమ్మ గుడి నిర్మాణం చేయడం జరుగుతుంది. పోచమ్మ గుడి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి తన వంతు సహాకారంగా 10వేల రూపాయలు విరాళంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తొండలపల్లి ప్రశాంత్ రెడ్డి, తలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రకంటి శివకుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి మ్యక శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినాల డేవిడ్, గాదె రేణు రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ హరికిషన్ రెడ్డి, చంద్రమౌళి, మట్ట అంజయ్య, శెట్టి రాజశేఖర్, బోడే కిషన్, మచ్చేందర్, రాములు, రామచంద్రి, జహంగీర్, పరమేష్, రమేష్ , పవన్ వాల్మికి, బొడ్డ్ మహేష్ , భాస్కర్, మాధవులు, బలరాం, నరసింహ, బాలస్వామి, అంజయ్య, కృష్ణయ్య పాల్గోన్నారు.

## ఘనంగా శ్రీనిధి స్కూల్ వార్షికోత్సవం




హైదరాబాద్, మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో గల శ్రీ నిధి స్కూల్ వార్షికోత్సవం ముఖ్య అతిథిగా పాల్గొన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ సందర్బంగా పాఠశాల యాజమాన్యంతో కలిసి జ్యోతి ప్రజ్వలనచేశారు. చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ విద్యతో పాటు చిన్నతనం నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, అలాంటప్పుడే రానున్న రోజులలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని స్పష్టం చేశారు. విద్యతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు క్రీడలలో కూడా పాల్గోనేలా ప్రోత్సహించాలని, చిన్నారుల ప్రతిభను ముందే గుర్తించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో శ్రీధర్ వర్మ ,సతీష్ ,దొర అరుణ్ గఫ్ఫార్ ,రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకెరటానికి దక్కిన గౌరవం

### కార్మిక సంక్షేమ సంఘం నేత పినపాక ప్రభాకర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జనవరి 26): కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల్లో తెలంగాణ ఉద్యమ కెరటం మందకృష్ణ మాదిగకు స్థానం దక్కడం తెలంగాణ సమాజానికి దక్కిన గౌరవంగా భావించాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. వృద్దులు, వికలాంగుల పెన్సన్లకోసం, గుండె జబ్బులున్న చిన్నారులకు ప్రభుత్వమే వైద్యం చేయాలని ఆయన పోరాటాలు చాలా గొప్పవన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గీతారెడ్డిపై ప్రోఫేసర్ కోదండరాం చేసిన వాఖ్యలకు క్షమాపణలు చెప్పించినటువంటి విషయాలు చాలా ఉన్నాయన్నారు. మందకృష్ణ పోరాటం మూలంగానే ఆరోగ్యశ్రీ ఆలోచ న వచ్చిందని అసెంబ్లీ సాక్షిగా నాటి ముఖ్యమంత్రి వైఎస్సార్ ఒప్పుకున్నారని ఆయన గుర్తు చేశారు. మందకృష్ణ మాదిగకు పద్మ అవార్డు దక్కడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ అబినందనలు తెలియజేశారు.

## బాదిత కుటుంబాన్ని పరమార్శించిన ఉప్పల వెంకటేష్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 26 ) : మండల పరిదిలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన పోలే అంజమ్మ గత వారం రోజుల క్రితం మృతి చెందింది. అంజమ్మ మృతి విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆదివారం బాదిత కుటుంబ సభ్యులు పోలే ఎల్లయ్య, యాదయ్య, రాములులను పరామర్శించి వారికి అండగా ఉంటానని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కెంచ హైమావతి రమేష్, గడ్డమీది తండా సర్పంచ్ ఈశ్వర్ నాయక్, రాజు, మాజీ ఉప సర్పంచ్ చప్పిడి చంద్రయ్య, మాజీ వార్డ్ సభ్యులు తోట పాండురంగయ్య, ఎండి జాంగిర్, వరికుప్పల ఈదన్న, భీమ్లాల్, పుల్లయ్య, చెన్నయ్య, కృష్ణయ్య, యాదయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూనో జనరల్ ఇన్సూరెన్స్ తన 'టాకింగ్ జీబ్రా' ప్రచారముతో రోడ్డు భద్రతకు జీవం పోసింది

హైదరాబాదు, మేజర్ న్యూస్ : ఇదివరకు ఎడెల్విస్ జనరల్ ఇన్సూరెన్స్ అని పిలువబడిన జూనో జనరల్ ఇన్సూరెన్స్, కొత్త-తరం డిజిటల్ ఇన్సూరర్, ట్రాఫిక్ నియమాలను అనుసరించడము యొక్క ప్రాముఖ్యతను గురించి వాహనదారులు మరియు పాదచారులకు అవగాహన కలిగించటానికి, ఒక ఆకర్షణీయమైన మరియు మరపురాని విధానములో 'ది టాకింగ్ జీబ్రా' అనే ఒక ప్రత్యేక రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది.

జనవరి 16 నుండి జనవరి 25 వరకు జరిగే ఈ కార్యక్రమము సురక్షితమైన రోడ్ల కొరకు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించుటకు జూనో జనరల్ ఇన్సూరెన్స్ యొక్క నిబద్ధతలో భాగము మరియు ఇది రోడ్డు రవాణా మరియు జనవరి నెలను రోడ్డు భద్రత నెలగా రహదారుల మంత్రిత్వశాఖ (ఎంఓఆర్?టిహెచ్) ప్రకటనకు అనుగుణంగా ఉంటుంది. టాకింగ్ జీబ్రా ప్రచారము ద్వారా, రోడ్డు ప్రమాదాలను తగ్గించుట మరియు బాధ్యతాయుతమైన రోడ్డు వినియోగ సంస్కృతిని పెంచుటపై జాతీయ దృష్టిని విస్తరించటం జూనో లక్ష్యము.ది టాకింగ్ జీబ్రా ప్రచారము వినూత్నమైన ఏకైక కార్యక్రమము. ఇందులో ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద జీవము పోసుకున్న ఒక చమత్కారమైన మరియు పరస్పరం స్పందించే ఒక జీబ్రా ఉంటుంది. ప్రచారములో భాగంగా, జీబ్రా మాదిరిగా వేషము వేసుకున్న ఒక ప్రమోటర్ %-% జీబ్రా క్రాసింగ్స్ యొక్క స్వరూపం %-% రద్దీ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ప్రజలతో ఇంటరాక్ట్ అవుతాడు. ఆరు ప్రధాన నగరాలు %-% ముంబై, గోవా, కోల్?కత్తా, ఢిల్లీ, హైదరాబాదు మరియు బెంగళూరులలో ఈ మస్కట్, రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరు మాట్లాడాలని అనుకునే మరియు నిజమైన ఆందోళన ఉన్న ఒక శీర్షికగా చేయటానికి చమత్కారంగా మరియు హాస్యభరితంగా డ్రైవర్లు మరియు పాదచారులతో ఇంటరాక్ట్ అవుతారు. రెడ్ లైట్ వద్ద ఆగడం మరియు జైవాకింగ్ నివారించడం వంటి ఆవశ్యక ఆచరణలను ప్రోత్సహిస్తూ 'కీప్ యువర్ కూల్, ఫాలో ట్రాఫిక్ రూల్స్' అని ప్రతి ఒక్కరికి గుర్తుచేస్తుంది.

## ఘనంగా శ్రీనిధి స్కూల్ వార్షికోత్సవం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో గల శ్రీ నిధి స్కూల్ వార్షికోత్సవం ముఖ్య అతిధిగా పాల్గొన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ సందర్బంగా పాఠశాల యాజమాన్యంతో కలిసి జ్యోతి ప్రజ్వలనచేశారు. చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ విద్యతో పాటు చిన్నతనం నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, అలాంటప్పుడే రానున్న రోజులలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని స్పష్టం చేశారు. విద్యతో పాటు చిన్నారుల తల్లిదండ్రులు క్రీడలలో కూడా పాల్గోనేలా ప్రోత్సహించాలని, చిన్నారుల ప్రతిభను ముందే గుర్తించాలని అన్నారు.

## ప్రజాపాలనతోనే పేదల కళ్ళలో ఆనందం : సంక్షేమ పథకాలను ప్రారంభించిన గట్ల, డోకూరి






తలకండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 26) : తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం పేదల అభ్యునతికై ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు మండల పరిదిలోని ఖానాపూర్ గ్రాంలో మండల ప్రత్యక అధికారిణి నాగరత్నం ఆద్వర్యంలో ఆదివారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డి ఆదేశాను సారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రత్యేకర కార్యక్రమంలో మండల అధికారులు, నాయకులు పాల్గోని లబ్దిదారులకు నియామక పత్రాలు అందజేశారు. 1033 మంది రైతులకు రైతు భరోసా, 98 మందికి నూతన రేషన్ కార్డులు, 157 మందికి ఇందిరమ్మ ఇళ్ళు, 23 మందికి ఇందిరమ్మ ఆతీమయ భరోసా రావడం జరిగిందని తహసీల్ధార్ నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అద్యాక్షులు డోకూరి ప్రబాకర్‌రెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ పథకాలను ప్రారంభించుకోవడం చాల సంతోషంగా ఉందని, ఇది ప్రజా ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం అన్నారు. మండలంలోని ఒక్క గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం తీసుకుందనీ అందులో భాగంగా ఖానాపూర్ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇండ్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరుచేయించి పేద వారి కండ్లలో ఆనందం చూడడమే లక్ష్యం అని ఎమ్మెల్యే సొంత గ్రామాన్ని ఒక ఆదర్శగ్రామంగా తిర్చిదిద్దుతారని ప్రభాకర్‌రెడ్డి అన్నారు. అనంతరం గట్ల కేశవరెడ్డి మాట్లాడుతూ ఆనాడు రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఇండ్లు ఇచ్చారు, నేడు రేవంత్ రెడ్డి ఇండ్లను ఇస్తున్నారని వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్ధార్ నాగార్జున, ఎంపిడిఓ శ్రీకాంత్, ఉప తహసీల్ధార్ సంతోష్, ఎంపిఓ రఘు, ఏపిఓ కృష్ణ, ఈసి కృష్ణయ్య, సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్యగౌడ్, మాజీ సర్పంచ్ వెంకట్‌రామ్‌రెడ్డి, రమేష్‌యాదవ్, ఎంపిటీసి సరిత గణేష్, నర్సింహ్మగౌడ్, శంకర్‌నాయక్, రవీందర్‌నాయక్, పాల్గోన్నారు.

# పలు కాలనిలలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు

★దేశ ప్రగతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి ★76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 26 ): మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 1,2, అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో నాదర్గుల్లోని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ సభ్యులు మహేశ్వరం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ... అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ ప్రజలతా ఏకమై ఒక సుస్థిరమైన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకొని సంపూర్ణ స్వతంత్రాన్ని పొందిన రోజు అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రధాని మోడీ ప్రభుత్వం పని చేస్తుందని దేశ ప్రగతి కోసం ప్రతి ఒక్కరు ఏదో ఒక విధంగా కృషి చేయాలని తెలిపారు. భారతదేశాన్ని వికసిత్ భారత వైపు నడిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి స్థానిక మాజీ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, సహకార బ్యాంకు డైరెక్టర్లు పెతుల పుల్లారెడ్డి, తోట ప్రతాపరెడ్డి, గిరిబాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు శివారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, పోరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మర్రి అంజిరెడ్డి, రేసు నరసింహారెడ్డి, కళ్యాణ్, లక్ష్మారెడ్డి, జెక్కిడి లింగారెడ్డి, పాలుబాయ్ అశోక్, రామిడి శూరకర్ణ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, మంత్రి మహేష్, నర్సింగ్ యాదవ్, లాలం కొండయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ్, నరేందర్, లక్ష్మణ్, సాయి, సంతోష్, కృష్ణ ముదిరాజ్, రావుల మల్లేష్, జ్ఞానేశ్వర్, మోతీలాల్ నాయక్, మంగపతి నాయక్, శ్రీను నాయక్, గోపాల్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాలతో పాటు మాజీ సైనికుడి కుటుంబాన్ని పట్టించుకోని బిఆర్ఎస్

- 2004లో చారకొండ మండలం బోడబండతాండ మాజీసైనికుడు మహిపాల్‌నాయక్ అమరుడైతే ఆయన కుటుంబానికి న్యాయం చేయలేని గత ప్రభుత్వాలు
- అమరజవాన్ కుటుంబానికి న్యాయం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్ళిన టిపిసిసి అధికారప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్
- సి.ఎం చొరవతో మాజీ సైనికుడి కుటుంబానికి 5ఎకరాల భూమి కేటాయింపు, పట్టాదారు పాస్‌బుక్కుల జారీ
- సంక్షేమ పథకాల అమలే కాదు.. మాజీ సైనికుడి కుటుంబానికి న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రజాపాలనకు నిదర్శనం : టిపిసిసి ముఖ్య అధికారప్రతినిధి, తెలంగాణ పొల్యూషన్‌బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 26): తెలంగాణ సెంటిమెంట్‌తో పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమంతో పాటు దేశరక్షణలో అమరులైన మాజీ సైనికుని కుటుంబానికి సైతం న్యాయం చేయలేక ఉచిత హామిలతోనే కాలయాపనగావించినట్లు టిపిసిసి ముఖ్య అధికారప్రతినిధి, తెలంగాణ పొల్యూషన్‌బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్ ఆరోపించారు. నేడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతిని కాంక్షించి గ్యారెంటీ పథకాలు, మెనిఫెస్టోలో పొందుపర్చిన హామిలను అమలు చేస్తుండడంతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన కొనసాగుతున్నదని ఆయన పేర్కొన్నారు. చారగొండ మండలం బోడబండతాండకు చెందిన మాజీ సైనికుడు మహిపాల్‌నాయక్ దేశరక్షణలో 2004లో దివంగతులయ్యారు. ఈమేరకు ఆయన కుటుంబానికి 5ఎకరాల భూమి, ఇంటిస్థలం కేటాయిస్తామని గత పాలకులు హామిలిచ్చినప్పటికి యేండ్లు గడుస్తున్నా కార్యరూపం దాల్చకపోవడంతో మాజీ సైనికుడి కుటుంబీకులు టిపిసిసి అధికారప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్‌బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీసింగ్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణల దృష్టికి తీసుకెళ్ళినట్లు చెప్పారు. దీంతో స్పందించిన బాలాజీసింగ్ విషయాన్ని భారత రాష్ట్రపతితో పాటు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి మాజీ సైనికుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరడంతో ఇటీవలే మాజీ సైనికుడి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం 5ఎకరాల భూమి కేటాయించిందని, ఇట్టి భూమికి సంబంధించి మాజీ సైనికుడు మహిపాల్‌నాయక్ కుటుంబీకులకు పట్టాదారు పాసుబుక్కులు కూడ జారీ అయినట్లు బాలాజీసింగ్ వివరించారు. ఈ మేరకు భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక నాయకులతో కలిసి అమరజవాన్ మహిపాల్ నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి బాలాజీసింగ్ నివాళులర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేశరక్షణలో ప్రాణాలొడ్డిన మాజీ సైనికుడి కుటుంబానికి 5ఎకరాల భూమి కేటాయించి న్యాయం చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి , మంత్రివర్గానికి బాలాజీసింగ్ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రజాపాలన అంటే సంక్షేమ పథకాల అమలే కాకుండ అమర జవాన్ల కుటుంబాలకు సైతం అండగా ఉండడమే నిదర్శనమని ఠాగూర్ ఉద్ఘాటించారు.



## డిగ్రి కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 26): బడంగ్పేట్ డిగ్రీ కళాశాలలో క్రీడల విభాగం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 76 గణతంత్ర దినోత్సవాన్ని ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధులకు సెల్యూట్ చేసి స్వాతంత్రం రోజున ఇది వారిని గుర్తు చేసుకునే సగర్వంగా భారతదేశమాతకు వందనాలు తెలుపుకుందాం అన్నారు. డాక్టర్ రాజకుమార్ వైస్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ... ఎందరో త్యాగఫలం ఈ శుభదినం అన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా గత మూడు రోజుల నుండి కళాశాలలో వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. ఇందుకు స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహ రాజు ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ వెంకట్ రెడ్డి డాక్టర్ ఎన్ జ్యోతి ఇంగ్లీష్ అధ్యాపకురాలు డాక్టర్ రేవతి ఫిజిక్స్ అధ్యాపకురాలు కిరణమై బాటనీ అధ్యాపకురాలు డాక్టర్ రామరాజు సురేందర్ మిగతా అధ్యాపకులు కబడ్డీ వాలీబాల్ కోకో చెస్ వివిధ ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులలో ఉత్తమమైన ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. పాటల పోటీల ద్వారా విద్యార్థుల లో పోటీ తత్వం పెరుగుతుందని ఉత్తమ భవిష్యత్తు బాటలు వేసినట్లు ఉంటుందని డాక్టర్ వెంకటరెడ్డి జ్యోతి అన్నారు. అధ్యాపకులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వైభవంగా ఈ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు.

## 16.50 లక్షల రూపాయలతో చేపడుతున్న గ్రానైట్ ఫ్లోరింగ్ పనులకు శంకుస్థాపన

మాజీ మంత్రి శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 26): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ శ్రీ మత్స్యావతార వెంకటేశ్వర స్వామి దేవస్థానం లోపల కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి (దాత నాలుగు లక్షల రూపాయలు) ఆధ్వర్యంలో 16.50 లక్షల రూపాయలతో చేపడుతున్న గ్రానైట్ ఫ్లోరింగ్ పనులకు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ తో పాటు డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ సిద్ధాల లావణ్య బీరప్ప, మేకల విజయలక్ష్మి, రవీందర్ రెడ్డి, నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, యాదగిరి మహిళా నాయకురాలు సుర్వి లతా శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 26): మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ, 22వ డివిజన్లో 75 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు ఇంద్రారెడ్డి శంకుస్థాపనలు చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు సిద్ధల లావణ్య ఫ్లోర్ లీడర్ భూపాల్ రెడ్డి బి ఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, నాయకులు మహిళా నాయకురాలు అనుబంధ సంఘాల అధ్యక్షులు కాలనీవాసులు సబితా ఇంద్రారెడ్డిని కలిసి అభిమానులు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.